بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 8

సంచిక : 37

వార్షిక చందా 600/-రూ॥

14 సెప్టెంబర్ 2023 క్రీ, శ. 27 సఫర్ 1445 హి,ఖ. 14 తబూక్ 1402 హి, శ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَالَّذِیۡنَ اٰمَنُوۡا بِاللّٰہِ وَرُسُلِہٖ
وَلَمۡ یُفَرِّقُوۡا بَیۡنَ اَحَدٍ مِّنۡہُمۡ
اُولٰٓئِکَ سَوۡفَ یُؤۡتِیۡہِمۡ اُجُوۡرَہُمۡ

అనువాదం: అల్లాహ్‌ను అతని ప్రవక్తలను విశ్వసించి వారిలో ఎవరి మధ్య భేదములను పాటింపని వారికే అతడు తప్పక ప్రతిఫలమును ప్రసాదించును. అల్లాహ్ క్షమానుగణ ప్రపూర్ణుడు, పరమ కారుణ్యమూర్తి.

(అన్నిసా: 153)

## అహ్మదియ్యా వార్తలు

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِكۡ لَنَا فِیۡ عُمُرِهٖ وَاَمۡرِهٖ۔

**జమాఅత్‌లో ఒక పవిత్రమైన మార్పు రావాలనే చింతన నాకు చాలా అధికముగా ఉన్నది.**
**మీరు మీలో ఒక పవిత్రమైన మార్పును తెచ్చుకోండి. పూర్తిగా ఒక క్రొత్త మానవుని వలే పరివర్తనం చెందుము.**
**అందుకే మీలో ప్రతి ఒక్కరు ఈ రహస్యమును అర్థం చేసుకోకవడం తప్పనిసరి. నేను నేను కాదు, మరొకరిని అనే చెప్పుకునేలా మార్పును తెచ్చుకోండి.**

జమాఅత్‌లో ఒక పవిత్రమైన మార్పు రావాలనే చింతన నాకు చాలా అధికముగా ఉన్నది. జమాఅత్ పరివర్తనంను గూర్చి నా మనస్సులో ఉన్న ఊహా చిత్రమునకు అనుగుణముగా ఇంకా మార్పు రాలేదు. ఈ పరిస్థితులను చూసినచో నా పరిస్థితి **లా అల్లక బాఖిఉన్ న్నఫ్‌సక అల్లా యకూనూ మూమినీన్** (షుఅరా: 4) అనుగుణముగా మారుతుంది. బైఅత్ సమయంలో కొన్ని పదాలను రామచిలుక వలె బట్టిపట్టాలనేది నా ఉద్దేశం కాదు. దాని వలన ఎలాంటి ప్రయోజనం చేకూరదు. మనస్సును పవిత్రం చేసుకొను విజ్ఞానాన్ని సాధించుకోండి. దీని అవశ్యకతే అధికముగా ఉన్నది. మసీహ్ (అ) మరణం, జననం గూర్చి వాదించడం, చర్చిండం మన ఉద్దేశం ఏమాత్రం కాదు. ఇది అధమ స్థాయికి చెందిన విషయం. ఇవే చాలవు. అదొక పొరపాటు. దానిని మనం సరిచేశాము. కాని మన కర్తవ్యం, మన లక్ష్యం ఇలాంటి వాటి నుండి చాలా దూరంలో ఉన్నాయి. అదేమనగా మీరు మీలో ఒక పవిత్రమైన మార్పును తెచ్చుకోండి. పూర్తిగా ఒక క్రొత్త మానవుని వలే పరివర్తనం చెందుము. అందుకే మీలో ప్రతి ఒక్కరు ఈ రహస్యమును అర్థం చేసుకోకవడం తప్పనిసరి. నేను నేను కాదు, మరొకరిని అనే చెప్పుకునేలా మార్పును తెచ్చుకోండి. నేను మీకు మరల తెల్పునదేమనగా, ఖచ్చితముగా మీరు కొంత కాలం పాటు నా సామీప్యంలో ఉండి, మీరు పరివర్తనం చెందారని గ్రహించుకోనంత వరకు మీకు ఎలాంటి ప్రయోజనం చేకూరదు.

స్వభావంలో, మేధోస్థితిలో, మనోభావాల స్థితిలో అత్యుత్తమ పవిత్రతను సాధించినప్పుడే ప్రయోజనం చేకూరును. లేనిచో ఎలాంటి ప్రయోజనం చేకూరదు. ప్రాపంచిక కార్య కలాపాలు అన్నింటిని వదిలివేమని నేను చెప్పడంలేదు. అల్లాహ్ తాలా ప్రాపంచిక కార్యకలాపాలకు అనుమతినిచ్చాడు. ఎందుకనగా ఈ మార్గంలో కూడ కొన్ని కష్టాలు ఎదురవుతాయి. ఈ కష్టాల వలనే మానవుడు దొంగగా, లంగగా, మోసగాడిగా, దోపిడిదారుడిగా మారిపోతుంటాడు. రకరకాల చెడు అలవాట్లను అలవర్చు కుంటాడు. కాని ప్రతిదానికి ఒక పరిది ఉంటుంది. నీ ధార్మిక మార్గంలో నీకు సహాయంగా నిలుచునంత వరకే నీవు ప్రాపంచిక కార్యకలాపాలను చేపట్టుము. వాటి నిర్వాహణలో కూడ ధార్మికతయే సంకల్ప సాధనమై ఉండాలి. కావున నేను ప్రాపంచిక కార్య కలాపాలను చేపట్టవద్దని నివారించడం లేదు. అదే విధముగా రాత్రింభవళ్ళు ప్రాపంచిక కార్యకలాపాలలోనే మునిగి దేవుని కోటాను కూడ ప్రాపంచికతతోనే నింపుము అని నేను చెప్పడం లేదు. ఒకవేళ ఎవరైన ఇలా చేసినచో వారు నిలువరించు సాధనాలను తామే ఏర్పర్చుకున్న వారగుదురు. అలాంటి వారి నోటి నుండి కేవలం వాగ్దానాలు మాత్రమే వెలువడుతాయి. మొత్తానికి తెల్పునదేమనగా సజీవుల సామిప్యంను ఎంచుకొనుము. తద్వారా సజీవుడైన అల్లాహ్ మహత్యములు నీకు కనిపిస్తుంటాయి. **(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 478, ప్రచురణ 2018 ఖాదియాన్).**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### కొంత అప్పును తగ్గించడం...

(2418) హజ్రత్ కఅబ్ రజియల్లాహ్ అన్‌హు ఇలా ఉల్లేఖించారు. వారు రజి (హజ్రత్ అబ్దుల్లాహ్ ) బిన్ అబీ హద్‌రజ్ రజిను తన దగ్గరి నుండి తీసుకున్న అప్పును చెల్లించమని మస్జిద్‌లో అడిగారు. ఈ విషయంలో వారు ఎంత బిగ్గరగా మాట్లాడుకుంటున్నారు అనగా నిజానికి ఇంట్లో ఉన్నటు వంటి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వారి మాటాలను విన్నారు. కావున హుజూర్ (స) తమ గదికి ఉన్నటు వంటి పరదాను ప్రక్కకు జరిపి అటువైపు చూస్తూ, వారిని పిలిచారు. ఓ కఅబ్ రజి! అందుకు వారు రజి వస్తున్నాను ఓ దైవ ప్రవక్తా! అని సమాధానం ఇచ్చారు. హుజూర్ (స) మరల నీవు ఇచ్చిన అప్పులో నుండి ఈ మెరకు తగ్గించుము అని అన్నారు. ఆపై సగ చేస్తూ సగం అని సూచించారు. అందుకు హజ్రత్ కఅబ్ రజి ఓ దైవ ప్రవక్తా! నేను తగ్గించాను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హుజూర్ (స) అబ్దుల్లాహ్ రజితో వెళ్ళుము ముందుగా అతని అప్పు చెల్లించుము అని అన్నారు.

### సామూహిక నమాజ్ యొక్క ప్రాధాన్యత...

(1420) హజ్రత్ అబూహు రైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నమాజ్ చదువించుము అని నేను మరొకరిని ఇమాంగా నియమించి ఎవరైతే ఇళ్ళలో ఉండి కూడ నమాజ్‌కు రాని వారు ఉన్నారో వారి ఇళ్ళకు వెళ్ళి వారు లోపల ఉండగానే నేను బయటి నుండి వారి ఇళ్ళకు నిప్పు పెట్టాలని సంకల్పించు కున్నాను. (సహి బుఖారి కితాబుల్ ఖుసూమాత్, సంపుటి 4, ప్రచురణ 2008 ఖాదియాన్)

**మక్కాను జయించిన తరువాత ఖాన కాబాలో ఉన్నటు వంటి విగ్రహాలను ముక్కలు ముక్కలుగా చేసి పారవేయడం జరిగింది. ఆ సమయంలో రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సూక్తినే పఠించారు.**

సయ్యిదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు బనీ ఇస్రాయీల్ అధ్యాయపు 82 వ సూక్తి “ **వ ఖుల్ జాఅల్ హఖ్ఖు వ జహఖల్ బాతిలు ఇన్నల్ బాతిల కాన జహూఖా** ”ను విశ్లేషిస్తూ ఇలా పేర్కొన్నారు.

ఈ సూక్తిలో మదీనా జీవితం ప్రారంభం కావడంతోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శక్తి పెరుగుతుంది మరియు బలపడుతుంది. శత్రువుల బలహీనులై, నిస్సహాయులై, శక్తిహీనులై పోయే పరిస్థితులు ఏర్పడుతాంయని, ఈ క్రమంలో అసత్యం బలహీన పడుతూ పడుతూ చివరికి అంతరించి పోతుందని తెల్పడం జరిగింది. మక్కాను జయించిన తరువాత అరబ్ నుండి విగ్రహారాధనను శాశ్వతముగా అంతం చేయడం జరిగింది. ఖుర్ఆన్ కరీం యొక్క అధ్భుత మహాత్య మేమనగా, అది ప్రతి సందర్భం కోసం ఒక పెద్ద ఆంశాన్ని కల్గియుండే పదాలను ఎంపిక చేసుకుంటుంది. ఈ సూక్తిలో జహఖ అనే పదంను ఎంచుకోవడం జరిగింది. ఈ పదానికి బదులుగా **హలఖ** లేదా **బతల** వంటి పదాలను కూడ సేకరించవచ్చును. కాని అసత్యం అంతమయ్యే క్రమం **జహూఖ** అనే పదం ద్వారా స్పష్టమైనట్లుగా ఆయా పదాల ద్వారా స్పష్టముగా బహిర్గతం కాదు. **జహూఖ** అనే పదానికి బలహీనవడి, అంతమైపోవడం అనే అర్థాలు వస్తాయి. కావున మక్కా వారితో ఈ విధముగానే చోటు చేసుకున్నది. అంతేగాని విగ్రహాలన్ని ఒక్కసారే అంతమై పోలేదు. ముందుగా విగ్రహారాధన మందగించినది. ఆ తరువాత నెమ్మది నెమ్మదిగా విగ్రహారాధన అంతమైపోవునట్టి సమయం వచ్చింది. అలా **జహూఖ** అనే పదం వినాశనమయ్యే విధాన క్రమంను వివరముగా తెలియ జేసింది.

మక్కాను జయించిన తరువాత ఖాన కాబాలో ఉన్నటు వంటి విగ్రహాలను ముక్కలు ముక్కలుగా చేసి పారవేయడం జరిగింది. ఆ సమయంలో రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సూక్తినే పఠించారు. **(10వ పేజిలో...)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

لَا اِلٰہَ اِلَّا اللہُ مُحَمَّدٌ رَّسُوْلُ اللہِ

”مجھ کو کافر کہہ کے اپنے کفر پر کرتے ہیں مہر
یہ تو ہے سب شکل ان کی ہم تو ہیں آئینہ دار“

(منظوم کلام حضرت مرزا غلام احمد قادیانی مسیح موعود و مہدی معہود علیہ السلام)

## అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌పై హైదరాబాద్ మున్సిఫ్ పత్రిక చేసిన ఆరోపణలకు సమాధానాలు.

కొన్ని రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వఖ్ఫ్ బోర్డు నుండి అహ్మదీయులు ముస్లిం కారు అనే ప్రకటన వెలువడింది. ఈ ప్రకటన ద్వారా అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను ముస్లిమేతరులుగా నిర్ధారించడం జరిగింది. ఈ అంశంను పరిగణలోకి తీసుకున్న కేంద్ర మైనారిటి వ్యవహారాల మంత్రివర్యులు స్మృతీ ఈరాని గారు 26 జులై 2023 బుధవారం రోజున ఆంధ్రప్రదేశ్ వఖ్ఫ్‌బోర్డు చేసిన ప్రకటనను చట్ట విరుద్ధమైన చర్యగా పేర్కొంటూ ఏ రాష్ట్ర వఖ్ఫ్ బోర్డుకు ఏ వ్యక్తిని గాని, ఏ వర్గాన్ని గాని వారి ధర్మము నుండి వెలివేసే అధికారం లేదని, దేశంలో ఉన్న వఖ్ఫ్ బోర్డులన్నియు పార్లమెంట్ ద్వారా ఏర్పాటు చేసిన రాజ్యాంగ పరిదిలోకి వస్తాయని, ఏ వఖ్ఫ్ బోర్డు కూడ పార్లమెంట్ గౌరవమర్యాదలకు భంగం కలిగించ కూడదని, పార్లమెంట్‌లో తయారు చేసిన చట్టాలకు వ్యతిరేకముగా వ్యవహరించకూడదని తేల్చిచెప్పారు. అంతేగాకా వఖ్ఫ్‌బోర్డు జారి చేసిన ఫత్వాను ప్రభుత్వ ఆదేశముగా చలామణి చేయుటకు ఏ మాత్రం అనుమతి లేదని, ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరి నుండి సమాధానం కోరామని కూడ తెలిపారు.

స్మృతి ఈరాని గారి ఈ ప్రకటనపై ముసల్మాను ఉలమాలు, ముస్లిం వర్గాలు, వ్యక్తిగతంగా మరియు పత్రికల ద్వారా తమ ఆగ్రహాన్ని, ఆవేశాన్ని వ్యక్తం చేశారు. స్మృతి ఈరానీ గారి ప్రకటనను తప్పుబడుతూ, వఖ్ఫ్ బోర్డు ఫత్వాను సరైనదని , సమంజస మైనదని పేర్కొన్నారు. అంతేగాకా అహ్మదియ్య ముస్లిం జమాఅత్ సభ్యులను కాఫిర్లుగా ముస్లిమే తరులుగా నిరూపించడానికి అసత్యాలను, కల్పితాలను ఆధారాలుగా చూపారు. అంతటితో ఆగకుండా కొందరు అసత్యవాదులు అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌పై తీవ్రమైన ఆరోపణలు, అభండాలను మోపారు. ఇన్షా అల్లాహ్ మేము వారి అసత్యాలకు, కల్పితాలకు, నిరాధర విషయాలకు వివరముగా సమాధానాలు ఇస్తున్నాము.

జమీఅతుల్ ఉలమా హింద్ ఒక ప్రతికా ప్రకటనను విడుదల చేస్తూ అందులో “ అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను ముస్లిమేతరులుగా ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ వఖ్ఫ్‌బోర్డు నిర్ణయం ముమ్మాటికి సరైనదే అని, ఈ ఆంశంలో కేంద్ర మంత్రి స్మృతి ఈరానీ గారే అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని” అని పేర్కొన్నారు.

జమీఅతుల్ ఉలమా హింద్ అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను ముస్లిమేతరులుగా ప్రకటించడానికి చూపిన ఆధారాలను ఇక్కడ ప్రస్తావించుచున్నాము.

జమీఅతుల్ ఉలమా హింద్ తన ప్రెస్ రిలీజ్‌లో “ఇస్లాం యొక్క పునాది రెండు ప్రధాన సిద్ధాంతాలపై ఆధారపడి ఉన్నది. (1) దైవత్వం అనగా అల్లాహ్ తాలాను ఉనికి మరియు సుగుణాల పరంగా ఒక్కడే అని, అతనికి మరెవ్వరు సాటి లేరని విశ్వసించడం. (2) ప్రవక్తుత్వం అనగా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ సందేశహరులు మరియు అంతిమ ప్రవక్త అని విశ్వసించడం. హుజూర్ (స) పై దైవవాణుల మరియు ప్రవక్తుత్వ పరంపర ముగిసిపోయింది. కావున వారు (స) తీసుకవచ్చిన ధర్మశాస్త్రమే అంతిమ మరియు సంపూర్ణమైన ధర్మశాస్త్రము. ఈ రెండు ఇస్లామీయ సిద్ధాంతాలకు భిన్నముగా మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అంతిమ ప్రవక్త అనే సిద్ధాంతంనకు పూర్తి వ్యతిరేకమైన అభిమతాన్ని ఏర్పర్చుకున్నారు. ఇట్టి సిద్ధాంత పరమైన మరియు ఖచ్చితమైన విభేదము ఉన్నందు వలన ఖాదియానీయులను ఇస్లామీయ వర్గాలలో పరిగణించ డానికి ఏ మాత్రం అవకాశం లేదని, ఇస్లామీయ సమాజానికి చెందిన అన్ని ధార్మిక పాఠశాలలు ఈ వర్గీయులు ముస్లిమేతరులనే ఏకాభిప్రాయాన్ని కల్గియున్నాయి ” అని పేర్కొన్నది.

మరల జమీఅతుల్ ఉలమా హింద్ తన ప్రెస్ రిలీజ్‌లో “ ఈ క్రమంలో ప్రముఖ ముస్లిం వర్గమైనా రాబ్తా ఆలమే ఇస్లామీ దివి 6,7,8,9,10 ఏప్రిల్ 1974 తేదిలలో ఏర్పాటు చేసిన తమ సమావేశాలలో 110 దేశాల నుండి వివిధ ముస్లిం వర్గాలకు చెందిన ప్రతి నిధులు పాల్గొన్నారని, వారందరు కూడ ఖాదియానియత్ విషయంలో ఏకాభిప్రాయినికి వచ్చారని, ఫలితముగా ఈ వర్గీయులను ఇస్లాం నుండి బహిష్కరిస్తున్నట్లు, వారిని ఇస్లామీయ శత్రువులుగా పరిగణిస్తున్నట్లుగా ప్రకటించినట్లు ” పేర్కొన్నది.

కావున ఒక విధముగా చెప్పదలచినచో జమీఅతుల్ ఉలమా హింద్ అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను ఈ క్రింది కారణాల వలన ముస్లిమేతరులుగా ప్రకటిస్తున్నట్లుగా తెల్పింది.

–అహ్మదియ్య ముస్లిం జమాఅత్ అల్లాహ్ తాలా యొక్క దైవత్వంను విశ్వసించదు, అల్లాహ్ తన ఉనికి పరంగా, సుగుణాల పరంగా ఒక్కడే అని నమ్మదు.

–అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అంతిమ ప్రవక్తగా విశ్వసించదు.

–ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా దైవవాణుల మరియు ప్రవక్తుత్వ పరంపర ముగిసి పోయిందని, హుజూర్ (స) తీసుకవ చ్చిన ధర్మ శాస్త్రము చివరిదని, సంపూర్ణమైనదని విశ్వసించదు.

–ఇస్లామీయ సమాజానికి చెందిన అన్ని మదర్సాలు ఈ వర్గీయులను ముస్లిమేతరులుగానే ఏకీభవిస్తున్నారు.

–రాబ్తా ఆలామే ఇస్లామీ ఈ వర్గీయులను ఇస్లాంనుండి బహిష్కరిస్తున్నట్లుగా, వీరు ముస్లింలకు శత్రువులుగా ప్రకటన చేసింది.

అల్లాహ్ తాలాయొక్క ఉనికి మరియు సుగుణాల విషయంలోగాని, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విషయంలో గాని జమీఅతుల్ ఉలమా హింద్ అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌పై చేసిన ఆరోపణలను చూసినచో అవి కేవలం అసత్యము మరియు అసభ్యకరమైనవిగానే కనిపిస్తాయి. కావున మేము వారి ఆరోపణలకు మరియు అభండాలకు వివరణాత్మకముగా సమాధానాలు ఇస్తున్నాము. అన్నిటికంటే ముందుగా మేము తెల్పున దేమనగా అహ్మదియ్య ముస్లిం జమాఅత్ అల్లాహ్ తాలా యొక్క దైవత్వం మరియు అతని ఉనికి, సుగుణాలపై సంపూర్ణ విశ్వాసాన్ని కల్గియున్నది. అంతేగాకా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మనస్ఫూర్తిగా ఖాతమున్నబియ్యీన్‌అని విశ్వసించు తున్నది. ఆం ! అల్లాహ్ తాలా సుగుణాలపై ప్రామాణికమైన విశ్వాసాన్ని ఎవరైన కల్గిలేనిచో అది కేవలం జమాఅతుల్ ఉలమా హింద్ మరియు దాని ఉలమాలు, దానికి మద్దతు నిచ్చు ఉలమాయే కల్గిలేరని చెప్పవచ్చును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్‌గా విశ్వసించని వర్గం కూడ జమీఅతుల్ ఉలమా హింద్ మరియు వారి మిత్రపక్ష ఉలమాయే. ఇన్షా అల్లాహ్ ఈ సత్యాన్ని మేము మీ ముందు ఆధారాలతో నిరూపిస్తాము.

మరల హైదరాబాద్ మున్సిఫ్ దినపత్రిక మనస్సును బాధించడంలో మరియు అసత్యమును ప్రకటించడంలో జమీఅతుల్ ఉలమాల హింద్ కంటే ఒక అడుగు ముందే ఉన్నది. ఆ పత్రిక 25 జులై 2023నాటి సంచికలో అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌పై కొన్ని తీవ్రమైన ఆరోపణలు చేస్తూ, నిందలు మోపింది.

منصف

منگل۔ ۲۵؍جولائی ۲۰۲۳ء م ۶؍محرم الحرام ۱۴۴۵ھ

### قادیانیوں کی نشاطات خبیثہ اور ملت اسلامیہ ہند

بھارتیہ جنتا پارٹی کے مرکز اور مختلف ریاستوں میں اقتدار میں آنے کے بعد اسلام دشمن طاقتیں یہ سمجھ کر کہ انہیں حکومت وقت کی پشت پناہی حاصل ہوگی اور جب تک یہ حکومت رہے گی انہیں مسلمانوں کے خلاف نفرت پھیلانے اور ان پر کاری ضرب لگانے کا موقع حاصل رہے گا مسلمانوں کے خلاف سازشیں کرنے لگی ہیں تو بھلا قادیانی کب پیچھے رہنے والے ہیں۔ اس گروہ نے یہ دیکھا کہ کچھ شرپسند طاقتیں مسلمانوں سے ابنائے وطن کو بدظن کرنے کے لئے ’کافر‘ اصطلاح کا استحصال کرنے لگی ہیں تو اس نے بھی اپنی نشاطات خبیثہ کا آغاز کردیا اور حکومت کی ہمدردیاں بٹورنے کے لئے یہ باور کروانے لگی ہے کہ مسلمان انہیں بھی کافر گردانتے ہیں اس لئے انہیں مسلمانوں کے ذریعہ مسلمان قرار دیا جائے‘ چنانچہ احمدیہ مسلم جماعت انڈیا نے چند دنوں قبل مرکزی حکومت سے ایک نمائندگی کرتے ہوئے یہ درخواست پیش کی کہ آندھرا پردیش وقف بورڈ نے جمعیتہ علماء ہند کے ایک فتویٰ کی اساس پر انہیں غیر مسلم اور کافر قرار دے دیا ہے جو کہ قانون وقف کے مغائر ہے‘ اس لئے مسلمانوں کو یہ ماننے پر مجبور کیا جائے کہ وہ بھی مسلمان ہیں۔ وزارت امور بہبود اقلیت سے کی گئی نمائندگی میں سال 2012ء میں متحدہ آندھرا پردیش کے وقف بورڈ کی جانب سے منظورہ قرارداد کا بھی حوالہ دیا گیا ہے جس میں وقف بورڈ نے مرزا غلام احمد قادیانی کے ماننے والوں کو مسلمان تسلیم نہیں کیا تھا اور وقف بورڈ میں درج قادیانی اوقافی جائیدادوں کو خارج کردیا تھا۔ یاد رہے کہ مجاہد ملت مولانا غلام افضل بیابانی المعروف خسرو پاشاہ کے دور صدارت میں وقف بورڈ نے یہ تاریخی قرارداد متفقہ طور پر منظور کی تھی۔ بدقسمتی سے صدر انجمن احمدیہ قادیان نے اس قرارداد کے خلاف ہائی کورٹ سے رجوع ہوتے ہوئے عبوری حکم التواء حاصل کیا تھا اور یہ درخواست ہنوز زیر تصفیہ ہے۔ اس نمائندگی کی اساس پر وزارت امور بہبود اقلیت نے ایک مکتوب چیف سکریٹری آندھرا پردیش کو روانہ کرتے ہوئے ان سے مداخلت کرنے کی خواہش کی۔ اس کے بارے جب اخبارات میں خبریں شائع ہوئیں تو عام مسلمانوں میں ایک بے چینی پیدا ہوگئی اور آندھرا پردیش کے مسلمان‘ اس صورت حال سے نمٹنے کے لئے علماء خاص کر حیدرآباد کے علماء کی طرف دیکھنے لگے کہ وہ کیا کرتے ہیں مگر افسوس کہ صرف انجمن تحفظ ختم نبوت کے کسی بھی ملی و دینی تنظیم نے اس کا نوٹ نہیں لیا۔ جمعیتہ علماء ہند‘ جماعت اسلامی‘ جمعیت اہل حدیث اور سنی علما کونسل اور خاص کر آل انڈیا مسلم پرسنل لاء بورڈ کو چاہئے کہ وہ حرکت میں آئے اور مرکزی و ریاستی حکومتوں سے نمائندگی کرتے ہوئے حقیقی صورت حال سے واقف کروائے۔ ان پر یہ ذمہ داری عائد ہوتی ہے کہ وہ مرزا غلام احمد قادیانی اور اس کے ماننے والوں کے دیگر مذاہب کے تعلق سے اعتقادات اور ماضی میں انگریزوں کے ساتھ مل کر کی گئی سازشوں سے واقف کروائیں۔ غیر مسلم تو کجا مسلمانوں کی اکثریت بھی اس گروہ کی خباثتوں اور ریشہ دوانیوں سے واقف نہیں ہے۔ اس گروہ کے مؤسس اور بانی مرزا غلام احمد قادیانی نے جھوٹ اور فریب کا سہارا لیتا رہا مگر جب اس کی تصانیف کا مطالعہ کرتے ہیں تو اس کا فریب عیاں ہوجاتا ہے۔ اس نے مجددیت‘ محدثیت‘ مہدویت‘ مثلیت مسیح‘ مسیحیت‘ ظلی نبی‘ بروزی نبی‘ حقیقی نبی‘ ظل محمد صلی اللہ علیہ وسلم حتیٰ کہ خدا ہونے کا دعویٰ کیا‘ اس کے باوجود اس کو ماننے والے خود کو احمدی مسلمان کہلوانا پسند کرتے ہیں اور یہ امید رکھتے ہیں کہ مسلمان بھی انہیں ایسا ہی خیال کریں۔ سوال یہ پیدا ہوتا ہے کہ آیا قادیانیوں کو مسلمان تسلیم کرنے کے لئے ملک کے مسلمانوں کو مجبور کیا جاسکتا ہے؟ اور اگر حکومت ایسا کچھ کرتی ہے تو کیا ملت اسلامیہ ہند بغیر احتجاج کرے اس کو تسلیم کرلے گی جب کہ خود قادیانی ہم مسلمانوں کو مسلمان نہیں مانتے‘ گویا کہ ان کی نظر میں ہم مسلمان‘ کافر ہیں مگر وہ عوام کو کبھی نہیں بتاتے کہ ان کے گرو مرزا غلام احمد قادیانی اور ان کے بڑے ان تمام مسلمانوں کو کیا سمجھتے ہیں جو مرزا قادیانی کے دعوؤں کو قبول نہیں کرتے۔ مرزا غلام احمد قادیانی اپنی کتاب تذکرہ صفحہ نمبر 519 پر یہ فتویٰ دیتا ہے کہ ”خدا تعالیٰ نے میرے پر ظاہر کیا ہے کہ ہر ایک شخص جس کو میری دعوت پہنچی ہے اور اس نے مجھے قبول نہیں کیا وہ مسلمان نہیں ہے اور خدا کے نزدیک قابل مواخذہ ہے“۔ ایک اور جگہ مرزا نے لکھا ”اب ظاہر ہے کہ ان الہامات میں میری نسبت بار بار بیان کیا گیا ہے کہ یہ خدا کا فرستادہ، خدا کا مامور، خدا کا امین اور خدا کی طرف سے آیا ہے جو کچھ کہتا ہے اس پر ایمان لاؤ اور اس کا دشمن جہنمی ہے“۔ (رسالہ دعوت قوم، رخ 11، صفحہ 62 حاشیہ)۔ یہ کس منہ سے خود کو ملت اسلامیہ کا حصہ قرار دیتے ہیں؟ ہمیں اس بات سے کوئی سروکار نہیں کہ حکومت اس ٹولہ پر کیا کیا عنایتیں کرتی ہیں مگر حکومت کے لئے مناسب نہیں ہے کہ وہ قادیانیوں کو مسلمان تصور کرنے کے لئے ہم کو مجبور کرے۔ اگر اس فتنہ کا بروقت سدباب نہیں کیا گیا تو وہ دن دور نہیں جب وہ حکومت کو غلط باور کرواتے ہوئے مسلمانوں کی مساجد اور اداروں پر قبضے کرنے لگ جائیں اس لئے ملی تنظیموں کی یہ ذمہ داری بنتی ہے کہ وہ بھی حکومت سے نمائندگی کرتے ہوئے اس معاملہ میں مداخلت سے باز رکھے۔ اگر ملت اسلامیہ ہند اس فتنہ کا بروقت نوٹ نہیں لیتی ہے تو مستقبل قریب میں سنگین نتائج کا سامنا کرنا پڑے گا جس کے لئے ہماری نئی نسل ہمیں معاف نہیں کرے گی۔

మున్సిఫ్ పత్రికలో ప్రచురించిన కథనం ఈ పేజిలోనే చూడవచ్చును. మున్సిఫ్ చేసిన ఆరోపణలలో కొన్నింటిని ఇక్కడ పేర్కొనడం జరుగుతుంది. ఇన్షా అల్లాహ్ వీటికి కూడ తదుపరి సంచికలో సమాధానం ఇచ్చెదము.

మున్సిఫ్ పత్రిక ఇలా ప్రచురించింది:

○ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మరియు వారిని విశ్వసించు ప్రజలు ఇతర మతాల పట్ల కల్గియున్నటువంటి అభిప్రాయాలను, గతంలో ఆంగ్లేయులతో కలిసి చేసిన కుట్రలను గూర్చి సామాన్య ప్రజలకు తేలియజేయవలసిన బాధ్యత జమీఅతుల్ ఉలమా హింద్, జమాఅతే ఇస్లామీయ, జమీఅతు అహలే హదీస్, సున్ని ఉలమా కౌన్సిల్ మరియు ప్రత్యేకించి ముస్లిం పర్సనల్‌లా బోర్డు.......లపై ఉన్నది.

(10వ పేజిలో....)

# జుమా ప్రసంగము

ఈ జల్సాలో పాల్గొనడానికి మనకంటూ ఒక లక్ష్యము ఉన్నది. ఆ లక్ష్యమేమనగా మన ఆధ్యాత్మిక, విజ్ఞాన మరియు సుగుణాల స్థితిగతులను మెరుగు పర్చుకోవడం. అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమాభిమానాలను మన హృదయంలో సుస్థిరపర్చుకోవడం.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన మన సేవకులు ఎంతో ఉత్తమముగా తమ తమ బాధ్యతలను నిర్వహిస్తారని నేను విశ్వసించుతున్నాను.

మన పనులు మన తెలివి తేటలు లేదా అనుభవం వలన పరిపూర్ణతకు చేరుకోవు. అవి కేవలం అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక అనుగ్రహంతోనే పరిపూర్ణతకు చేరుకుంటాయి.

ఒకవేళ సుగుణాలు లేనిచో మరేమి ఉండవు. కేవలం సేవకుల ఉత్తమ ప్రవర్తన మరియు వ్యవహారల వలనే ఈ వాతవరణం శాంతియుతముగా, సామరస్యముగా మారిపోదు. జల్సాలో పాల్గొనే ప్రతి ఒక్కరు కూడ తమ ఉత్తమ గుణగణాలను ప్రదర్శించాలి. మహిళలు ఈ విషయాన్ని దృష్టియందుంచుకోవాలి, పురుషులు ఈ విషయాన్ని దృష్టియందుంచుకోవాలి.

ప్రతి ఒక్కరు తమపై తమ సోదరుడికి ప్రాధాన్యతను ఇవ్వాలనే విషయాన్ని దృష్టియందుంచుకోవాలి. ఒకవేళ మనలో ప్రతి ఒక్కరికి ఈ ఆలోచనల కల్గినచో, అదే విధముగా మనం అల్లాహ్ తాలా ప్రీతిని పొందడం కోసం ఇతరుల హక్కులను చెల్లించవలెనని భావించినచో అట్టి ప్రాంతం ప్రేమానురాగాలతో కూడిన సమాజంగా మారుతుంది.

ఈ రోజు ముహర్రం 10వ తేది. దురూద్ షరీఫ్‌ను పఠించాలి. అల్లాహ్ తాలా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి అంతస్థులను పెంచాలనే, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశమునకు విజయం, వైభవం చేకూరలనే, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకవచ్చిన ధర్మ శాస్త్రానికి జీవనం మరియు ఘనత లభించాలనే, హుజూర్ (అ) తమ సమాజం కోసం చేసిన దుఆల నుండి మనం కూడ ప్రయోజనం పొందాలనే, అల్లాహ్ తాలా ఇట్టి సమాజాన్ని అన్ని రకాల చెడుల నుండి కాపాడాలనే భావనలతో మనం దురూద్ షరీఫ్‌ను పఠించాలి.

జల్సాలో పాల్గొనే ప్రతి ఒక్కరు పురుషుల ప్రాంగణంలో మరియు స్త్రీల ప్రాంగణంలో తమ చుట్టు ఉన్న పరిసరాలను సెక్యూరిటి పరంగా పరిశీలిస్తుండాలి.

జల్సా సాలాన సేవకులకు మరియు అతిథులకు అమ్యూలమైన సూచనలు, సలహాలు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 28 జులై 2023 ( 28 వఫా 1402) హదీఖతుల్ మహ్దిా ఆల్టన్, హెంపషైర్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో, జమాత్-ఎ-అహ్మదీయ యు.కే యొక్క జల్సా సలానా ఈ రోజు ప్రారంభమవుతుంది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో, సుమారుగా గత నాలుగు దశాబ్దాలుగా ఇక్కడ ఖిలాఫత్ సమక్షంలో జల్సాలు జరుగుతున్నాయి. ప్రారంభంలో పెద్ద ఎత్తున సన్నాహాలు చేయవలసి వచ్చినందున ఇక్కడి జమాత్ చాలా విషయాలను నేర్చుకోవలసి వచ్చింది. ఇందు కోసం హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ వ్యక్తిగత శ్రద్ధ చూపారు మరియు మార్గదర్శకత్వం అందించారు.ానితో పాటు, పనిని నేర్పించడానికి అనుభవజ్ఞులైన వ్యక్తులను కూడా రబ్వా నుండి పిలిపించారు, వీరిలో అఫ్సర్ జల్సా సలానా, చౌదరి హమీదుల్లా సాహిబ్ చాలా సహాయాన్ని అందించారు.

1985లో, ఇక్కడ యు.కేలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ సమక్షంలో మొదటి వార్షిక సమావేశం జరిగింది. దీనికి ముందు, 1984లో జల్సా నిర్వహించబడింది, అయితే ఇది చాలా చిన్న స్థాయిలో జరిగింది - అయితే, మొదటి అధికారిక జల్సా 1985లో జరిగింది .

బహుశా కేవలం 5,000 మంది మాత్రమే హాజరైనప్పటికీ, ఆ సమయంలో నిర్వాహణ పరంగా చాలా ఆందోళన చెందారు. ఏర్పాట్లన్నీ ఎలా నిర్వహిస్తామనే ఆందోళన అందరిలోనూ నెలకొంది. కానీ ఇప్పుడు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో, ఖుద్దమ్-ఉల్-అహ్మదీయా యు.కే యొక్క ఇజ్తెమాస్‌కు హాజరు కావడం లేదా లజ్నా ఇమైల్లా యు.కేలో దాని కంటే ఎక్కువ మంది పాల్గొంటున్నారు. ఈ సహాయక సంస్థలు చాలా అద్భుతమైన రీతిలో వాటిని నిర్వహించగలుగుతున్నాయి. అందువల్ల, ఈ వివిధ ఏర్పాట్లన్నీ చేయడంలో నేడు యు.కే జమాత్ చాలా మంచి అనుభవాన్ని కలిగి ఉన్నదని చెప్పవచ్చును.

పూర్తి స్థాయిలో జల్సాలు జరిగి మూడు, నాలుగేళ్లుగా విరామం ఉండటంతో 40 వేల మందికిపైగా హాజరవుతారని అంచనా వేసిన యంత్రాంగం ఈ సందర్భంగా మనం సరైన ఏర్పాట్లు చేయగలమా? లేదా? అని మరోసారి ఆందోళనకు గురి అవుతుంది. అయితే, సర్వశక్తిమంతుడైన అల్లా దయతో, మన సేవకులు తమ విధులను అద్భుతమైన రీతిలో నిర్వహించగలరని నేను ఆశిస్తున్నాను.

మాషా-అల్లాహ్, ఇక్కడ నివసించే వారు, నిజానికి, ఇక్కడ పుట్టి, పెరిగి ఇప్పుడు పరిపక్వత సాధించిన వారు లేదా బాధ్యతలను తెలుసుకున్న యువకులు కూడా తమ విధులను ఉత్తమంగా నిర్వర్తించేంత అనుభవజ్ఞులయ్యారు.

గత ఆదివారం, నేను అప్పటి వరకు చేసిన ఏర్పాట్లను పరిశీలించాను మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో, ప్రతి విభాగంలోని సేవకులు బాగా సిద్ధమయ్యారని మరియు వారి తమ బాధ్యతల పట్ల అవగాహన కలిగి ఉన్నారని నేను గ్రహించాను. ఆ విధంగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క దయతో, అన్ని రకాల ఆందోళనలు దూరమైపోయాయి.

కొంత విరామం తర్వాత మరోసారి పెద్ద ఎత్తున జల్సా నిర్వహించడం జరుగుతున్నందున కొన్ని లోటుపాట్లు ఉండవచ్చనే ఆందోళనకు అధికార యంత్రాంగం గురి అయ్యింది. ఇన్షా అల్లాహ్, మనం అల్లాహ్ తాలా యొక్క ప్రేమాభిమానాలను పొందుటకు ఎల్లప్పుడు ప్రయత్నించినచో ఈ ఆందోళనలు, యంత్రాంగ చింతనలు అన్ని కూడా తొలగిపోతాయి. మనం చేసే ఏ పని కూడ

మన యోగ్యత లేదా అనుభవం ద్వారా పూర్తి కాదు, అది పూర్తిగా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క దయతో మాత్రమే పూర్తి అవుతుంది.

గత జుమా ప్రసంగంలో ఈ అంశంపై మాట్లాడుతూ అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలకు అనుగుణముగా నడుచుకుంటూ, కష్టపడి పనిచేసినచో, ఉత్తమ సుగుణాలను ప్రదర్శించినచో, దుఆలతో అల్లాహ్ సహాయ సహకారాలను ఆశిస్తూ, ప్రతి సేవకుడు, ప్రతి పర్యవేక్షకుడు తన బాధ్యతలను నెరవవేర్చుటకు ప్రయత్నించినచో అల్లాహ్ తాలా తప్పకుండా మన పనులలో శుభములను అనుగ్రహిస్తాడని నేను సేవకులకు సంక్షిప్తముగా తెలిపాను. కేవలం మతపరమైన ప్రయోజనాల కోసం ఇక్కడ సమావేశమైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు నిస్వార్థంగా సేవ చేయడానికి మమ్మల్ని మనము సమర్పించుకున్నాము. కావున ఏ ఉత్సాహంతో మీ అందరు మిమ్ములను మీకుగా సేవ చేయడానికి అంకితం చేసుకున్నారో అదే ఉత్సాహంను స్థిరముగా కొనసాగిస్తూ ఢ్యూటీలు ఉన్నన్ని రోజులు మీరు ఆయా సేవలను సక్రమంగా అందించండి అని నేను మరల సేవకులకు తెల్పుచున్నాను.మీరు అతిథులకు సేవ చేసే హక్కులను నెరవేర్చే చోట, సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను ఆరాధించే హక్కులను కూడా మనం తప్పక నెరవేర్చాలనే ఈ వాస్తవాన్ని ఎప్పటికీ మర్చిపోకండి. మన ప్రార్థనలను మనం కాపాడుకోవాలి మరియు ప్రతి క్షణం ఈ వాతావరణం నుండి ప్రయోజనం పొందుతూ మిమ్ములను మీరు పవిత్రులుగా మార్చుకోవడానికి ప్రయత్నించాలి.

కేవలం మీరు మీ విధుల హక్కులను నెరవేర్చి మేము మా లక్ష్యాన్ని నెరవేర్చామని ఎప్పుడూ అనుకోకూడదు. ఆరాధనల హక్కులను చెల్లించకుండా మన లక్ష్యం ఎన్నడు నెరవేరదు. కాబట్టి, విధుల్లో ఉన్న పిల్లలు, యువకులు, పురుషులు మరియు స్త్రీలు కూడా ఈ ఆరాధనల హక్కును నెరవేర్చాలని గుర్తుంచుకోవాలి.

దీని తర్వాత, జల్సాకు వచ్చిన అతిథులకు కూడా ఈరోజు కొన్ని విషయాలు చెప్పాలనుకుంటున్నాను. జల్సాకు హాజరైన ప్రతి ఒక్కరూ నేను చెప్పబోయే విషయాలను కేవలం లాంఛనప్రాయంగా పరిగణించకూడదని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. నేను వాటిని కేవలం చెప్పాను మరియు మీరు వాటిని విన్నారు. ఇక సరిపోతుంది అని భావించకూడదు. అలా సరిపోదు. నిజానికి వీటిని కూడా అమలు చేయాల్సిన అవసరం ఉంది.

మొదటిది, అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే, జల్సాలో పాల్గొనడానికి ఇక్కడికి వచ్చిన వారందరూ "ఈ జల్సా ఇతర ప్రాపంచిక సమావేశాల లాంటిది కాదు" అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తెల్పిన విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. (షహదతుల్ ఖురాన్, రూహానీ ఖజాన్ సంపుటి 6, పేజి. 395).

ఈ జల్సాకు హాజరు కావడంలో మనకంటూ ఒక లక్ష్యం ఉన్నది. ఆ లక్ష్యం మనం మన ఆధ్యాత్మిక, విజ్ఞాన, సుగుణాల స్థితులను మెరుగుపర్చుకోవడం. మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ప్రేమను మన హృదయాలలో స్థిరపర్చుకోవడం.

ఈ మనస్తత్వాన్ని అలవర్చుకుంటే, ప్రాపంచిక విషయాలపై దృష్టి ఉండదు. ప్రజల దృష్టి ప్రాపంచిక విషయాలపై లేనప్పుడు, జల్సా యొక్క ఏర్పాట్లలో కొన్ని లోపాలు ఉన్నప్పటికీ, అతిథులు ఆ లోపాలను పట్టించుకోరు. ఇలాంటి దృక్పథం ఉన్నప్పుడు ఆతిథ్యమిచ్చువారి నుండి లేదా జల్సా నిర్వాహకుల నుండి ఏదైనా లోపం ఉన్నప్పటికీ, అది తమకు ఎటువంటి ప్రభావాన్ని చూపదని ప్రజలు భావిస్తుంటారు. పైగా వారు తమ ఉద్దేశ్యం తమ ఆధ్యాత్మిక మరియు విజ్ఞాన స్థితిని మెరుగుపరచడమే అని భావించి, వారు జల్సా యొక్క కార్యకలాపాలు మరియు ప్రసంగాల నుండి అట్టి ప్రయోజనాలను సాధించవచ్చుఅని భావిస్తుంటారు.

అందువల్ల, మొదటి విషయం ఏమిటంటే, జల్సాకు హాజరైన ప్రతి ఒక్కరూ జల్సా సమయంలో ఎక్కడా తిరుగకుండా జల్సా యొక్క మొత్తం కార్యకలాపాలను వినాలి అనే ఒక ఖచ్చితమైన అభిప్రాయాన్ని ఏర్పర్చుకోవాలి. అదే విధముగా జల్సా కార్యక్రమాల మధ్య కల్పించే సమయాలలో భోజనం, ప్రార్థనలు చేసుకొని మరియు స్నేహితులతో కలుస్తూ ఆ సమయాన్ని కూడా అత్యంత సమర్థవంతంగా ఉపయోగించాలి. అయినా కూడ ఇంకా కొంత ఖాళీ సమయం ఉంటే, బజార్‌లో షాపింగ్ చేయడానికి ఖర్చు చేయడానికి బదులుగా, ఇషాత్ డిపార్ట్‌మెంట్ ఏర్పాటు చేసిన జమాత్ పుస్తకాల స్టాల్స్‌ను సందర్శించాలి. అదేవిధంగా, వివిధ కేంద్ర విభాగాలు మఖ్జన్-ఎ-తసవీర్, ది రివ్యూ ఆఫ్ రిలిజియన్స్, తబ్లిగ్ మరియు ఆర్కైవ్ జ్ డిపార్ట్‌మెంట్ కు చెందిన ప్రదర్శనలను ఉన్నాయి. మీరు వీటిని సందర్శించి విశ్వాసం మరియు చరిత్రపై మీ జ్ఞానాన్ని మెరుగుపరచుకోవాలి.

సంక్షిప్తంగా, మీరు ప్రాపంచిక ప్రయత్నాల నుండి మిమ్మల్ని పూర్తిగా వేరు చేసుకొని, ప్రత్యేకించి మీరు మీ విశ్వాసం మరియు విజ్ఞానాన్ని మెరుగు పరచుకోవడానికి ప్రయత్నించాలి. ఇలా జరిగినప్పుడే, పరస్పర ప్రేమానురాగాలు మరియు సంబంధాలను కూడా మెరుగుపడుతాయి. పరిపాలనలో గాని, ఆతిథ్యంలో గాని లోటుపాట్లు దొర్లినా, అవి కంటికి కనిపించవు. ఒక అందమైన వాతావరణం ఏర్పాటు చేయబడుతుంది, ఇది విశ్వాసుల నిజమైన వాతావరణాన్ని ప్రతిబింబిస్తుంది. మనం దీనిని సాధించకపోతే, జల్సా లక్ష్యం అనే వాతావరణాన్ని మనం సృష్టించలేదని అర్థం. ప్రజలు బలహీనతలను శోధించడం ప్రారంభించి, ఫిర్యాదు చేయడం ప్రారంభిస్తే, ఇంత పెద్ద-స్థాయిలో మరియు తాత్కాలికంగా చేసిన ఏర్పాట్లలో, దజన్ల కొద్దీ ఫిర్యాదులు తలెత్తవచ్చు, పరిపూర్ణత ఉండదు. అశాంతిని కలిగించే అనేక లోపాలు మనకు కనిపించవచ్చును. ఉదాహరణకు, ఆహారాన్ని అందించే విషయాన్ని చూసినచో అతిథులకు ఎటువంటి కొరత లేకుండా ఆతిత్యంను అందించడానికి నిర్వాహకులు ప్రయత్నిస్తుంటారు.డ్యూటీలో ఉన్న వాలంటీర్లు కూరలుగాని మరేవైన కాని తగ్గించకుండా అత్యున్నత నైతికతను ప్రదర్శిస్తూ అతిథులకు సేవ చేయడానికి ప్రయత్నిస్తారు. అయితే, కొన్ని సమయాల్లో, అంచనాలో మార్పులు చేర్పులు జరుగవచ్చును. ఫలితముగా తగిన మొత్తంలో ఆహారం అందుబాటులో ఉండక పోవచ్చు, అలాంటపుడు ఆగ్రహం వ్యక్తం చేయడం కంటే, కార్మికుల క్షమాపణలను హృదయపూర్వకంగా అంగీకరించాలి.

ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మన ముందు ఎలాంటి ఆదర్శమును ప్రవేశపెట్టారో హుజూర్ (అ) గారి జీవిత చరిత్రలోని ఒక సంఘటనను నేను మీ ముందు ప్రస్తావిస్తాను. ఇలా లిఖించబడి ఉన్నది. ఒకానొక సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక ప్రయాణంలో ఉన్నారు. పైగా పనిలో నిమగ్నమై ఉన్నారు.కావున ఇతర అతిథులకు వడ్డించే సమయంలో గాని, హుజూర్ (అ) గారికి వడ్డించిన సమయంలో గాని హుజూర్ (అ) భోజనం చేయలేదు. సేవకులు హుజూర్ (అ) కోసం అక్కడే అహారాన్ని ఉంచి, హుజూర్ (అ) తిన్నారా లేదా అన్నది గ్రహించకుండానే వారు ఆ ఆహారాన్ని తీసుకొని వెళ్ళవచ్చును. నిర్వాహకులు కూడ హుజూర్ (అ) భోజనం చేశారా? లేదా? అని చూసుకోలేదు. హుజూర్ (అ) పనిలోనే నిమగ్నమై ఉన్నారు. చాలా రాత్రి గడిచిన తరువాత హుజూర్ (అ)కు ఆకలి వేసింది. హుజూర్ (అ) భోజనం కోసం కబురు పంపారు. నిర్వాహకులందరు ఆందోళనకు గురైనారు. వచ్చిన అతిథులు, సేవకులు, పనివారు అందరు భోజనం చేశారు. ఉన్నదంతయు అయిపోంది. ఇప్పుడు ఏమి చేయాలి? అని చింతించసాగారు. భుజించడానికి ఏమిలేదు. రాత్రికూడ చాలా గడిచిపోయింది. బాజారు కూడ మూసివేశారు. ఏదైన హొటల్ నుండి ఏమైన తెప్పించాలని చూసిన హొటల్ కూడ మూసివేశారు. ఏదో విధముగా హుజూర్ అలైహిస్సలాంకు భోజనం అయిపోయింది అనే విషయం తెలిసింది. అదే విధముగా నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు. త్వరత్వరగా వండడానికి ప్రయత్నిస్తున్నారు అని కూడ తెలిసింది.అప్పుడు హుజూర్ అలైహిస్సలాం ఇలా అన్నారు. "ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. టేబుల్‌పై మిగిలిపోయిన కొన్ని రొట్టె ముక్కలు ఉన్నా కూడ వాటిని తీసుకరండి అని తెలిపారు. అలా మిగిలిన రొట్టె ముక్కలను హుజూర్ (అ) భుజించారు. మరియు నిర్వాహకుల ఆందోళనలను దూరం చేశారు.

కథకుడు ఇలా తెలిపాడు, "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ సందర్భంలోనే ఆహారం వండమని ఆజ్ఞాపించి ఉంటే, అది మనకు గౌరవాన్ని కల్గించి ఉండేది, మాకు సేవ చేయడానికి మరొక అవకాశంగా లభించదని మేము చాలా గర్వించి ఉండేవాళ్లం. ఆ సేవయే మాకు శుభప్రదమై ఉండేది. కాని హుజూర్ అలైహిస్సలాం మాకు కష్టమవుతుందని భావించి అవసరం లేదని చెప్పి మమ్మల్ని ఆపేశారు." (సీరత్ హజ్రత్ మసీహ్-ఏ-మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం, హజ్రత్ షేక్ యాకూబ్ అలీ ఇర్ఫానీ రజి, పేజి 322, ఎడిషన్ 2016) కాబట్టి ఈ ఉదాహరణను ఎల్లప్పుడు మనం మన ముందుంచుకోవాలి.

ఒకవేళ నిర్ణీత సమయానికి ఆహారం కోసం చేరుకోలేకపోతే, ఎటువంటి ఫిర్యాదులు చేయకూడదు. అందుబాటులో ఉన్నవి తినాలి. కొన్నిసార్లు, కూరలు సరిపోనప్పుడు, పప్పు కూరలను వండుతారు - ఇది సులభంగా మరియు త్వరగా వండబడుతుంది - తద్వారా అతిథుల ఆకలిని కూడ తీర్చవచ్చును. అందుకే అతిథులు కూడా ఆయా వంటలను సంతోషంగా తినాలి. అదేవిధంగా, ఆహారం వృధా కాకుండా చూసుకోవలని కూడ హుజూర్ (అ) తెల్పినారు. ప్రజలు రొట్టె ముక్కలను వదిలేస్తారని హుజూర్ (అ) కు కూడ తెలుసు, అందుకే హుజూర్ (అ)

ఆ ముక్కలనే తీసుకరండి వాటినే భుజిస్తాను అని అన్నారు. కావున ఇక్కడ కూడ నేను అతిథులకు తెల్పునదేమనగా రొట్టెలు చేయువారు రొట్టెలను మంచిగా కాల్చి ఇవ్వడానికి ప్రయత్నిస్తారు. కాని కొన్ని సందర్భాలలో కొన్ని చోట్ల రొట్టెలు సరిగా కాలవు. అలాంటప్పుడు చాలా పిండి పిండిగా ఉన్న రొట్టెలను మాత్రమే వదిలి వేయవలెను. అంతేగాని సాధారణ రొట్టెలను వృధా చేయకూడదు. కొద్దిగా కాలికాలని రొట్టెలు ఉన్నా కూడ వాటిని వృధా చేయకుండా తినాలి. ఇక్కడ రోటీ ప్లాంట్ పనిచేస్తోంది, ఇక్కడ వాలంటీర్లు ఎక్కువ సమయాన్ని వెచ్చించి కృషితో పని చేస్తారు ప్రతి సంవత్సరం, వారు మెరుగుపర్చడానికి ప్రయత్నిస్తారు.

అతిథులు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఆహారం వండేవారు లేదా రొట్టెలు తయారు చేసేవారు వంటమనుషులు కారు. వారందరు స్వచ్ఛంద సేవకులు. పైగా వివిధ రంగాలలో ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తుంటారు. అందువలన వారు చిత్తశుద్ధితో సేవలను అందిస్తున్నప్పుడు వారిని ప్రోత్సహించాలి.

ఉత్తమ సుగుణాలను ప్రదర్శించడం, చిరునవ్వుతో మర్యాదగా వ్యవహరించడం, ఒకరు మరొకరితో చిరునవ్వుతో పలుకరించుకోవడం, ఇతరుల కోసం త్యాగస్ఫూర్తిని చూపించడం వంటివి కేవలం సేవకుల పని మాత్రమే కాదు. అతిథులు కూడ ప్రత్యేకించి ఈ విషయాలను పాటించాలి.

ఒకవేళ సుగుణాలు లేనిచో ఏమియు లేదని అర్థం. కేవలం సేవకులు మంచి ప్రవర్తను చూపించినత మాత్రమున శాంతియుత వాతావరణం నెలకొల్పబడదు. బదులుగా, జల్సాకు హాజరైన వారందరూ మంచి నైతికతను ప్రదర్శించాలి. స్త్రీలు మరియు పురుషులు ఇద్దరూ ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

ఇంతకు ముందు నేను ఒక హదీస్‌ను తెల్పినాను. నవ్వడం కూడ విశ్వాసంలో ఒక భాగము. నవ్వడం ఒక దాతృత్వము. (జామీఅత్ తిర్మిజి, అబువాబుల్ బిర్రు వస్సల్వాతు, బాబ్ మాజాఅ ఫి సనఅల్ మాఅరుఫ్, హదీసు 1956)ఈ విషయాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి.

జల్సాలో ఉత్తమ సుగుణాలను కనబర్చాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూచించడం జరిగింది. లేదా అతిథులకు సంబంధించి చేసిన సూచనల ప్రామాణికం ఏమిటి? అని చూసినచో హుజూర్ (అ) ఇలాఇలా పేర్కొన్నారు: "సాధ్యమైనంత వరకు తన సహోదరుని సౌలభ్యాన్ని ఇష్టపడేంత వరకు ఒక వ్యక్తి విశ్వాసం సంపూర్ణంగా ఉండదని నేను చాలా నిజం చెప్తున్నాను. నా సోదరుడు బలహీనంగా మరియు అనారోగ్యంతో ఉన్నప్పటికీ, నా ముందు నేలపై పడుకుంటే, నేను ఆరోగ్యంగా మరియు క్షేమముగా ఉండి కూడ అతను దానిపై ఎక్కడ కూర్చోంటాడో అని ఆ మంచం స్వాధీనం చేసుకుంటే, నా పరిస్థితి ఎంతో దయనీయం. మరియు నేను లేచి ప్రేమ మరియు కరుణతో అతనికి మంచం ఇవ్వకపోతే, నా కోసం నేలను నేను ఇష్టపడకపోతే నా పరిస్థితి ఎంత విచారంగా ఉంటుంది. నా సోదరుడు అనారోగ్యంతో బాధపడుతూ ఉంటే, అలాంటి పరిస్థితిలో నేను హాయిగా నిద్రపోతూ మరియు అతనికి ఉపశమనం మరియు సాంత్వన కలిగించడానికి నా వంతు ప్రయత్నం చేయకపోతే నా పరిస్థితి ఎంతో దయనీయంగా ఉంటుంది. మరియు నాపై విశ్వాసం ఉన్న ఒక సోదరుడు అహంకారంతో నాతో కఠినంగా మాట్లాడితే (ఇది జల్సాలకు చాలా ముఖ్యం), నేను కూడా ఉద్దేశపూర్వకంగా మరియు తెలిసి అతనితో కఠినంగా స్పందిస్తే అది ఎంతో దయనీయంగా ఉంటుంది. దానికి విరుద్ధంగా, నేను అతను చెప్పేది ఓపికగా భరించాలి మరియు నా రోజువారీ ప్రార్థనలలో, ఏడుస్తూ అతని కోసం హృదయపూర్వకంగా ప్రార్థించాలి, ఎందుకంటే అతను నా సోదరుడు మరియు ఆధ్యాత్మికంగా అనారోగ్యంతో ఉన్నాడు. నా సోదరుడు అమాయకుడైనా, పెద్దగా నేర్చుకోకపోయినా, లేదా తెలివితక్కువతనంతో తప్పు చేసినా, నేను అతనిని ఎగతాళి చేయకూడదు లేదా కోపంతో అతని వైపు తొందరపడి, లేదా చెడు ఉద్దేశ్యంతో అతని లోపాలను ఇతరులకు చెప్పకూడదు. ఇవన్నీ వినాశనానికి మార్గాలు .

సున్నిత హృదయంతో ఉంటే తప్ప మరియు ఇతరులందరితో పోల్చి చూస్తే తనను తాను అత్యంత తక్కువ వ్యక్తిగా భావించే వరకు మరియు అతని అహంకారమంతా దూరంగా ఉంటే తప్ప ఎవరూ నిజమైన విశ్వాసి కాలేరు. ప్రజలకు సేవ చేయడం అనేది తమ ప్రజలకు నిజంగా సేవ చేసే వారికి ఒక ప్రత్యేక లక్షణం. పేదలతో వినయంగా నమస్కరిస్తూ దయతో మాట్లాడటం భగవంతుడు అంగీకరించిన లక్షణం. మరియు ఉపకారంతో అల్లర్లకు ప్రతిస్పందించడం అదృష్టానికి సంకేతం. మరియు కోపాన్ని అణచివేయడం మరియు కఠినమైన పదాలను సహించడం వంటివి పరాక్రమవంతుల లక్షణాలు. (షహదతుల్ ఖురాన్, రూహానీ ఖజాయిన్, సంపుటి 6, పేజీలు. 395-396).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన అనుచరులకు ఇచ్చిన సాధారణ మార్గదర్శకత్వాలు ఇవి. ఎల్లవేళలా, ముఖ్యంగా జల్సాల రోజుల్లో ప్రదర్శించాల్సిన ప్రాథమిక నైతిక లక్షణాలు ఇవి. ఈ మూడు రోజులలో మనం ఈ బోధనల ప్రకారం నడుచుకుంటే, కనీసం కొంత మేరకైనా, మన దైనందిన జీవితంలో వాటిని పాటించే అలవాటు ఏర్పడుతుంది. అయితే, ఆధ్యాత్మికత మరియు నైతికత పరంగా మెరుగుపరచడానికి జల్సాకు హాజరు కావాలనే ఉద్దేశ్యంతో ఇది షరతులతో కూడుకున్నది. జల్సాకు హాజరవడం ద్వారా నేను ఏమి నేర్చుకున్నాను అనే వాటిని ప్రతిబింబించడం ద్వారా, ఇతరుల హక్కులను నెరవేర్చడానికి ప్రయత్నించే అందమైన సమాజాన్ని శాశ్వతంగా స్థాపించవచ్చు. తనకంటే మరొకరికి ప్రాధాన్యత ఇవ్వడం అంత తేలికైన పని కాదు, దీనికి గొప్ప పోరాటం అవసరం. అందుకే హుజూర్ (అ) ఈ విషయం విశ్వాసానికి సంబంధించినదని చెప్పారు. వారి స్వంత కోరికలను త్యాగం చేసే మరియు ఇతరుల హక్కులను నెరవేర్చే గుణాన్ని కలిగి ఉండని వ్యక్తి యొక్క విశ్వాసం పూర్తి కాదు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కేవలం చిన్న విషయాల ఆధారంగా గొప్ప ప్రతిఫలానికి అర్హుడని చేయడు, వాస్తవానికి, అతను కృషిలో రాణిస్తున్న వారికి సమృద్ధిగా ప్రసాదిస్తాడు. ఇతరుల హక్కులను నెరవేర్చడం చాలా కష్టమైన పని, అందుకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు: "ఒక వ్యక్తి అల్లాకు ఇవ్వాల్సిన హక్కులను నెరవేర్చగలడు, కానీ ఇతరుల హక్కులను నెరవేర్చడం చాలా కష్టం." (మాల్ఫుజాత్ సంపుటి 8, పేజి 19, ఎడిషన్ 1984)

కాబట్టి, ప్రతి ఒక్కరూ తమ కంటే తమ సోదరులకు ప్రాధాన్యత ఇచ్చే మనస్తత్వాన్ని అలవర్చుకోవాలి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ప్రసన్నతను పొందాలంటే ఇతరుల హక్కులు తప్పనిసరిగా నెరవేర్చబడాలి అనే ఆలోచనతో మనలో ప్రతి ఒక్కరూ ఈ మనస్తత్వాన్ని అలవరచుకుంటే, సమాజం ప్రేమ మరియు ఆప్యాయతలతో కూడి ఉంటుంది.

ఈ ప్రేమ మరియు ఆప్యాయత యొక్క వ్యక్తీకరణ కేవలం జల్సా యొక్క మూడు రోజులకు మాత్రమే పరిమితం కాకూడదు. జీవితం మొత్తం ప్రేమ మరియు ఆప్యాయతకు ఆదర్శంగా ఉండాలి. ఎన్నో గొప్ప గొప్ప సూచనలను హుజూర్ (అ) స్వచ్ఛమైన సమాజ స్థాపన కోసం తెలిపారు. ఎవరైనా పరుషంగా మాట్లాడితే నేను కూడ అంతే ఘాటుగా స్పందించినచో నాపై చాలా విచారం.

నేను అతనితో కఠినంగా ప్రతిస్పందించడానికి బదులుగా, నేను అతని కోసం ప్రార్థించాలి. ఇస్లాం తీసుకురావాలని కోరుకునే సమాజం ఇదే, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకూడ తన అనుచరులలో ఇలాంటి సమాజాన్నే చూడాలని కోరుకున్నారు. ఒక వ్యక్తిలో చెడు గుణాలు కనిపిస్తే, వారు ఆధ్యాత్మికంగా అనారోగ్యంతో ఉన్నారని, వారిని నయం చేయడం లేదా వారు నయమయ్యేలా చూడడం మన బాధ్యత అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చాలా అందంగా చెప్పారు. ఇది ఇతరుల సంస్కరణ కోసమే కాదు, ఒకరి స్వంత సంస్కరణ కోసం కూడా. వాస్తవానికి, ఇతరులతో పోలిస్తే ఇది మనకు ఎక్కువగా వర్తిస్తుంది, ఎందుకంటే ఆ వ్యక్తి స్వయంగా ఆ అనారోగ్యం నుండి మొదటిగా నయం అయినప్పుడు మాత్రమే మరొకరి ఆధ్యాత్మిక అనారోగ్యాన్ని నయం చేయవచ్చు.

అందువల్ల, ఈ అనారోగ్యాలను నివారించడానికి, మనం ఇతరులలో తప్పులను వెదకడం మానాలి, ఇతరుల పట్ల సున్నిత హృదయంతో వ్యవహరించాలి. మరియు తమలోని అహంకారాన్ని నిర్మూలించుకోవాలి.

అందువల్ల, జల్సాకు ఆతిథ్యం ఇచ్చేవారు మరియు హాజరైనవారు ఇద్దరూ ఈ విషయాలను జాగ్రత్తగా ఆలోచించాలి. మనం ఒకరి లోపాలను మరొకరు పట్టించుకోకుండా, శాంతి మరియు దయతో కూడిన వాతావరణాన్ని నెలకొల్పడానికి కృషి చేస్తే, ఈ మూడు రోజులు మనం ఇక్కడ సమావేశమైన లక్ష్యాన్ని సాధిస్తాము.

కొన్ని సమయాల్లో, చాలా చిన్న విషయాలపై కూడ శత్రుత్వాలు తలెత్తుతాయి, ఇది ప్రజలు ఒకరినొకరు దూషించుకునే లేదా కొన్నిసార్లు శారీరక వాగ్వాదాల స్థాయికి వెళ్లే వాతావరణాన్ని తెస్తుంది. ఇలాంటి వాతావరణంనే నెలకొల్పాలని అనుకుంటే, తమ భావోద్వేగాలను నియంత్రించు కోకూడదనుకుంటే, వారు జల్సాకు హాజరుకాక పోవడమే మంచిది. అదేవిధంగా, డ్యూటీ సేవకులు తమ భావోద్వేగాలను నియంత్రించుకోలేకపోతే, వారు విధులు నిర్వహించకపోవడమే ఉత్తమం. ముఖ్యంగా ట్రాఫిక్ విషయానికి వస్తే పార్కింగ్‌కు స్థలం పరిమితం కావడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కార్ల సంఖ్య ప్రకారం పార్కింగ్ అందుబాటులో ఉంచబడింది, కానీ బహుశా ఈ సంవత్సరం ఎక్కువ కార్లు ఉండ వచ్చు, కాబట్టి పార్కింగ్ కోసం స్థలం పరిమితం చేయబడుతుంది. కొంతమందిని వేర్వేరు సైట్‌లకు పార్కింగ్ కోసం పంపితే, వారు సహకరించాలి. సాధారణంగా,

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో, ప్రజలు సహకరిస్తారు ఎందుకంటే జమాత్ సభ్యులు ఈ విధంగా శిక్షణ పొందారు. అయితే తమను వేరే సైట్‌కి పంపితే జల్సా సైట్‌కి చేరుకోవడం ఆలస్యమవుతుంది, జల్సా కార్యక్రమంలకు ఆలస్యం అవుతుందని భావించేవారు కొందరు ఉన్నారు. అలాంటి వ్యక్తులు నిర్వాహకుల పరిమితులను గుర్తుంచుకోవాలి. జల్సాలకు హాజరయ్యేందుకు వారికి అంత శ్రద్ధ ఉంటే, వారు సమయానికి ముందుగానే చేరుకోవాలి. అలాగే డ్యూటీలో ఉన్నవారు వారితో వాదించకుండా ప్రేమపూర్వకంగా వారికి విషయాలు వివరించే ప్రయత్నం చేయాలి. ప్రజలు ఒకరిపట్ల ఒకరు కఠినంగా ప్రవర్తించే ఒక్క సందర్భం కూడా తలెత్తకుండా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ చూడును గాకా!. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతిథులు సేవకులను ఎలాంటి ఆందోళనకు గురిచేయకుండా ఉండునట్లుగా చూడుగాకా!. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సేవకులకు సహనాన్ని ప్రసాదించుగాకా!.

సర్వశక్తిమంతుడైన అల్లా ఈ మూడు రోజులు కేవలం ప్రేమ మరియు ఆప్యాయతతో కూడిన పద్యాలు, నజాలు పాడటానికే పరిమితం కాకుండా, ఈ మూడు రోజులలో పొందిన శిక్షణ ప్రేమ మరియు అనురాగాల వాతావరణాన్ని పెంపొందించే అటువంటి సమాజ స్థాపనకు దారితీసేలా చేయునుగాకా!. ఇస్లామిక్ సమాజం యొక్క ముఖ్య లక్షణం ఇదే.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పదే పదే వివిధ సందర్భాలలో సద్గుణం మరియు దైవభక్తి యొక్క స్వచ్ఛమైన ఆలోచనలను పెంపొందించే దిశగా మనకు మార్గదర్శకాలు చేశారు. ఒక సందర్భంలో, అతిథులకు వారి బాధ్యతల గురించి సలహా ఇస్తూ మరియు స్వచ్ఛమైన ఆలోచనలను పెంపొందించే దిశగా దృష్టిని ఆకర్షిస్తూ, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు: "ఒక వ్యక్తి సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను సంతోషపెట్టడం కోసం మరియు అతని ఆజ్ఞలను నెరవేర్చడం కోసం మాత్రమే పుణ్యకార్యాలను నిర్వహించాలి. అంతేగాని అది ప్రతిఫలాన్ని ఇస్తుందా లేదా అనే విషయాన్ని చూడకూడదు. అటువంటి ఆలోచన మరియు అపోహలు తొలగించ బడినప్పుడు మాత్రమే విశ్వాసం సంపూర్ణ మవుతుంది. మరో మాటలో చెప్పాలంటే, ప్రతిఫలం పొందడం కోసం మాత్రమే ఇలాంటి పనులు చేయాలని ఆలోచించకూడదు. కాదు. నిజానికి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ప్రసన్నతను పొందేందుకు సత్కార్యములు చేయాలి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు. , "సర్వశక్తిమంతుడైన దేవుడు ఏ పుణ్యాన్ని వృధా చేయనివ్వడు అనేది నిజం అయినప్పటికీ: ఇన్నల్లాహ్ లా యుజీఉ అజరల్ ముహ్సినీన్ (తౌబహ్: 120)'నిశ్చయంగా, అల్లాహ్ మేలు చేసేవారి ప్రతిఫలాన్ని వృధా చేయడు. అయితే, మంచి చేసేవారికి ప్రతిఫలం లక్ష్యం కాకూడదు. ఏఅతిథి అయినా ఇక్కడకు అక్కడికి వెళ్ళినచో విశ్రాంతి తీసుకోవచ్చు, వారికి శీతల పానీయాలు అందిస్తారు లేదా వారికి విలాసవంతమైన ఆహారాన్ని అందిస్తారు, అనే ఆలోచనలతో వచ్చినచో అప్పుడు వారు ఈ విషయాల కోసం మాత్రమే వచ్చినవారవుతారు. ఏది ఏమైనప్పటికీ, ఆతిథ్యమిచ్చువారు సాధ్యమైనంత వరకు అతిథులకు ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూసుకుంటారు, వారికి అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుంటారు. ఇది వారి బాధ్యత. కాని అతిథులు ఇలాంటి ఆలోచనలతో రావడం అది వారికి నష్టాన్ని కల్గిస్తుంది. (మాల్ఫూజాత్, సంపుటి 2, పేజీలు. 371-372, ఎడిషన్ 1984).

అతిథులు గుర్తుంచుకోవలసిన ఆలోచన ఇది. ఇక్కడ బంధువులు లేని కొంతమంది అతిథులుగా వస్తుంటారు. వారు జమాత్ వసతి గృహాలలో బస చేస్తుంటారు. నెరవేర్చడానికి కష్టమైన డిమాండ్లు చేస్తుంటారు. అదేవిధంగా, కొన్ని ఇతర సౌకర్యాలు కూడ అందించలేని విధముగా ఉంటాయి. ఎందుకనగా ఇంత పెద్ద ఎత్తున నిర్వహించే జల్సా సలానాలో ఇలాంటి వాటిని అందించడం అసాధ్యం. ఈ విషయాన్ని చాలా మంది అర్థం చేసుకుంటారు. రెండు రోజుల క్రితం, ఒక కుటుంబం నన్ను కలవడానికి వచ్చింది, వారు చాలా ముందుగానే నిర్వాహకులకు తెలియజేసినప్పటికీ, కొన్ని పరిస్థితుల కారణంగా, వారు కోరుకున్నట్లుగా వసతిని కల్పించలేక పోయారు. అందువలన వారు తమ బంధువుల ఇంట్లో తమ స్వంత ఏర్పాట్లు చేసుకున్నారు. వారి బంధువుల ఇల్లు చాలా చిన్నది అయినప్పటికీ, వారు నిద్రించడానికి నేలపై పరుపులు లేదా షీట్లు వేసుకొని పడుకుందా మనుకున్నారు. అలా అతిథేయలు మరియు అతిథులు ఇద్దరూ ఇబ్బందులు ఎదుర్కొన్నారు, అయినప్పటికీ, వారు సంతోషంగానే ఉన్నారు, ఎందుకంటే వారు కనీసం జల్సా కార్యక్రమాలనైన వినవచ్చునని భావించారు. వారు ఈ విషయాలు సరదాగా చెప్పారు అది కూడా, నేను దాని గురించి వారిని అడిగిన తర్వాత మాత్రమే. వారు ఎటువంటి ఫిర్యాదులు చేయలేదు. ఇది చాలా మంది అతిథుల ప్రవర్తన. మరికొందరు నన్ను కలవడానికి వస్తున్నారు, మరియు వారి స్వభావాన్ని తెలుసుకొని, వారు జమాత్ వసతి గృహాలలో ఉండలేరని నేను భావిస్తుంటాను. కాని వారు సంతోషంగా ఆయా వసతి గృహాలలోనే ఉంటారు. నేను వారిని గూర్చి విరుద్ధంగా ఆలోచించినప్పటికీ వారు సంతోషంగా అక్కడే ఉంటారు. వారు వసతి గృహాలలో ఉండరని భావిస్తాను. కాని వారు సంతోషంగా బస చేస్తారు. మెజారిటీ ప్రజలు ఇలాగే ఉంటారు. కానీ కొంత మంది మాత్రం చాలా ఫిర్యాదు చేస్తుంటారు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కోసం వారు ఈ రోజులను ఉల్లాసంగా గడిపినట్లయితే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారిని ఇతర మార్గాల్లో ఆశీర్వదిస్తాడు.

ఇక్కడ వసతి ఏర్పాట్ల విషయానికొస్తే, గుడారాలలో లేదా సామూహిక ప్రదేశాలలో ఉన్నా, పెద్ద సంఖ్యలో ప్రజలు ఉండటం వల్ల అవన్నీ నిండిపోయాయని నేను నమ్ముతున్నాను. కాబట్టి, వేరుగా ఏర్పాట్లు చేయవలసి వచ్చి ఉండవచ్చును. అది కొంత ఇబ్బంది కలిగించవచ్చు, కానీ ఆ ఏర్పాట్లు కూడా అతిథులు సంతోషంగా అంగీకరించాలి. ఏది ఏమైనా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చెప్పినట్లుగా, అతిథులకు వీలైనంత వరకు సౌలభ్యం కల్పించే బాధ్యత అతిథేయులపై ఉంది మరియు చిన్న ఇబ్బందులను సహించినందుకు సర్వశక్తిమంతుడైన అల్లా అతిథులకు ఉత్తమ ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు. వారు దీన్ని గుర్తుంచుకోవాలి మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నుండి దీన్ని సాధించుకునెందుకు ప్రయత్నించాలి.

సమాజంలో శాంతి భద్రతల స్థాపన మరియు శాంతి భద్రతల వ్యాప్తికి సంబంధించి ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి బోధనలు ఏమిటి? అని చూసినచో ఒకసారి, ఒక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్లి ఇలా అన్నాడు: "ఓ అల్లాహ్ ప్రవక్తా! ఉత్తమమైన ఇస్లాం ఏమిటి?" ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా జవాబిచ్చారు, "అవసరమైన వారికి ఆహారం ఇవ్వండి. మరియు మీకు తెలిసినా తెలియకపోయినా అందరికీ సలాం చెప్పండి." (సహీహ్ అల్-బుఖారీ, కితాబ్ అల్-ఇమాన్, హదీస్ 12). సమాజంలో ప్రేమ మరియు సౌభ్రాతృత్వం, శాంతి మరియు భద్రతను నెలకొల్పడానికి ఇది అందమైన సూత్రం, ఈ సూత్రాన్ని అమలు చేస్తే, శాంతి మరియు భద్రతను పెంపొందించే సమాజం ఏర్పడుతుంది.

ప్రపంచంలోని చాలా అశాంతికి కారణం పేదలు మరింత పేదలుగా మారడం. నేటికీ రెండు పూటలా భోజనం చేయని వారు కోట్లాది మంది ఉన్నారు. ఒకవేళ భోజనం ఉంటే, వారికి ఇల్లు ఉండదు. సంపన్న దేశాలుగా పరిగణించబడే యు.కే వంటి దేశాల్లో కూడా ఇలాంటి దృశ్యాలు కనిపిస్తాయి - అయితే వారు మునుపటిలా సంపదను కలిగి లేరు. అయినప్పటికీ, వారు చాలా మంది ఇతరుల కంటే చాలా మెరుగ్గా ఉన్నారు, అయినప్పటికీ, వేలాది మంది ప్రజలు, పిల్లలు కూడా వీధుల్లో ఉన్నారు, వారు ధరల పెరుగుదల కారణంగా ఆహారం లేదా గృహాలను కొనుకోలేక పోతున్నారు. ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం ఇస్లాం యొక్క ప్రాథమిక బోధన. ముస్లింలు మాత్రమే ఈ సూత్రాన్ని అర్థం చేసుకుంటే మరియు వారి నాయకులు తమ ప్రజల హక్కులను గౌరవిస్తే మరియు తమ కోసం సంపదను సేకరించడం కంటే, వారు పేదలు మరియు నిస్సహాయుల అవసరాలను తీర్చుటకు సంపదను సేకరించి సమాజం నుండి అశాంతి మరియు అన్యాయంను దూరం చేసినచో బాగుండెది. ఈ రోజుల్లో, ఈ కారణంగానే చాలా అశాంతి వ్యాప్తి చెందుతోంది.

మరల ఇలా తెలిపారు. సలామ్ చెప్పమని సూచించారు. (నేను కేవలం


| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| అహ్‌దీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

ఒక అదనపు అంశంగా చెప్పాను.) మన సమాజంలో సలాం అలవాటు వ్యాప్తిచేయుటకు హుజూర్ (స) సలం చేయమని సూచించారు. "సలామ్" తెలియ జేయడం అనేది కేవలం మౌఖిక ఉచ్చారణగా కాకుండా మనస్ఫూర్తిగా "సలామ్" తెల్పడం వలన వారు శాంతిని తెలియజేయడం మరియు వ్యాప్తి చేయడం గురించి కూడా చురుకుగా ఆలోచిస్తారు. అలాంటి వ్యక్తులు ఒకరికొకరు సానుకూల భావాలను కలిగి ఉంటారు మరియు వారు ఇతరుల కష్టాలను తొలగించడానికి ప్రయత్నిస్తారు మరియు ప్రార్థిస్తారు. అందువల్ల, ఈ రోజుల్లో, ప్రతి అహ్మదీ శాంతి సందేశాన్ని వ్యాప్తి చేయడానికి కృషి చేయాలి, "అస్సలాము అలైకుం " చెప్పడం అలవాటు చేసుకోవాలి మరియు పరస్పర సానుకూల భావాలను ఏర్పరచుకోవాలి.

తమకు ప్రయోజనాన్ని చేకూర్చేవారినే ప్రజలు చాలా సంతోషంగా కలుసుకుంటారు మరియు మర్యాదపూర్వకంగా వారికి "సలామ్" చెబుతారు, లేదా వారు ఎవరితో అనుబంధాన్ని కలిగి ఉన్నారో వారిని చాలా సంతోషంగా కలుస్తారు. కానీ ఒకరి పట్ల మరొకరు శత్రుత్వం కలిగి ఉన్న వ్యక్తులు ఆ శత్రుత్వాన్ని తొలగించి, ఒకరి కోసం ఒకరు శాంతిని కోరుకునే ప్రార్థన వారి హృదయాలలో నుండి ఉద్భవించి నప్పుడు నిజమైన శాంతి మరియు భద్రతల వాతవరణం ఏర్పడుతుంది.

ఈ జల్సా సమయంలో, అలాంటి వ్యక్తులు తమ శత్రుత్వాలను తొలగించి సలాంలను తెలియజేయడానికి ప్రయత్నించాలి మరియు వారు సాధారణంగా ఈ వాతావరణంలో శాంతిని వ్యాప్తి చేయడానికి ప్రయత్నించాలి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇందుకు అనుగుణముగా నడుచుకొను భాగ్యమును ప్రతి ఒక్కరికి కల్గించుగాకా!. ఈ జల్సా వాతవరణం మొత్తం పూర్తి స్థాయిలో శాంతి మరియు సామరస్యాలను ఏర్పర్చడమే గాకుండా ఉన్నత సుగుణాలను ప్రదర్శిస్తూ దేవుని దాసుల హక్కులను నెరవేర్చుకోవడం మన జీవిత శాశ్వత భాగముగా మారవలెను.

జల్సా నిర్వాహణలో బాగంగా కొన్ని సాధారణ విషయాలను గూర్చి మీకు గుర్తుచేయాలనుకుంటున్నాను. వీటిని ప్రతి ఒక్కరు ఆచరించాలి. మొదటి విషయం ఏమిటంటే, మీరు జల్సా కార్యకలాపాలను నిశ్శబ్దంగా మరియు శ్రద్ధగా వినడానికి ప్రయత్నించాలి. అంతేగాని కొందరి ఉపన్యాసాలను వినడం మరికొందరి ఉపన్యాసాలను వినకపోవడం ఏ మాత్రం సరికాదు. జల్సాలో కూర్చోవాలనే విషయంను గూర్చి నేను ఇంతకు ముందు కూడ తెలిపాను. కొంతమంది ఉపన్యాసకుల ఉపన్యాసాలను శ్రద్ధగా వినడం, వారి హావభావాలను ఆనందించడం, మరి కొందరి ఉపన్యాసాలను వినకపోవడం వంటివాటిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఏ మాత్రం ఇష్టపడేవారు కాదు. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 398-401) వక్తలు తమ ప్రసంగాలను చాలా శ్రమతో తయారు చేసుకుంటారు. జల్సాకు హాజరైన వారందరూ జల్సా యొక్క కార్యక్రమాలన్నింటిలో పాల్గొని ఆధ్యాత్మిక మరియు విజ్ఞాన పరమైన ప్రయోజనాలను పొందేందుకు కృషి చేయాలి.

మీరు జల్సా రోజుల్లో అల్లాహ్ స్మరణ మరియు దరూద్ షరీఫ్ పఠనంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మనము ప్రస్తుతం ముహర్రం రోజులలో ఉన్నాము. ఈ రోజు 10 ముహర్రం. ఈ రోజుల చాలా ఎక్కువగా దురూద్ షరీఫ్‌ను పఠించాలి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క స్థాయి మరియు అంతస్థులను పెంచుతాడనే ఆలోచనతో దీనిని పఠించాలి. హుజూర్ (స) సందేశానికి విజయం మరియు సఫలతను అందించుగాకా!. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మశాస్త్రానికి జీవం మరియు వైభవాన్ని ప్రసాదించుగాకా!. తమ సమాజం కోసం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన దుఆల నుండి మనం కూడ ప్రయోజనం పొందునట్లు చేయుగాకా!. అల్లాహ్ తాలా ఈ సమాజాన్ని అన్ని రకాల చెడుల నుండి దూరంగా, పవిత్రముగా కాపాడుగాకా!.

నేడు, ముస్లింలు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స) పేరిట చాలా చేస్తున్నారు. వారు ఇస్లాం మతాన్ని కించపరుస్తున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లా వారికి వివేకాన్ని ప్రసాదించుగాకా!. నేటి కాలపు ఇమాంను స్వీకరించు భాగ్యాన్ని కల్పించుగాకా!. దుఆలు ప్రత్యేకంగా శుక్రవారాల్లో అంగీకరించ బడతాయి, కాబట్టి మీరు ప్రార్థన చేస్తున్నప్పుడు ఈ విషయాన్ని గుర్తుంచుకోండి. నేడు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స) పేరిట ముస్లింలు అని పిలవబడేవారు హుజూర్ సల్లల్లహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక మరియు భౌతిక సంతానంపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారు. నేడు అట్టి దౌర్జన్యాలనే వారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక వారసులు మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు హుజూర్ (అ) సమాజీకులపై కొనసాగిస్తున్నారు.

నేడు పాకిస్తాన్‌లో పరిస్థితి చాలా బాధాకరంగా ఉన్నది. ప్రత్యర్థులు నలుదిశల నుండి జమాత్‌కు హాని కలిగించడానికి ప్రయత్నిస్తున్నారు పైగా వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్న అభిమానంతో అలా చేస్తున్నామని, అహ్మదీయులు నవూజుబిల్లాహ్ ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవమాన పరుస్తున్నారని చెబుతుంటారు. నిజానికి మన విశ్వాసానికి మూలమే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ అని, మరియు వారు (స) తీసుకవచ్చిన దైవగ్రంథాన్ని విశ్వసించడం. నిజానికి మనం ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను శిరస్సా వహిస్తూ నేటి కాలంలో అవతరించిన హజ్రత్ మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసిస్తున్నాము.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఉన్న అభిమాన ప్రామాణికం ఏ స్థాయిలో ఉండేది?. ఏ కారణం అల్లాహ్ తాలా వారి (అ)కి ఆ స్థాయి మేరకు అనుగ్రహించాడు? అనే విషయాలను గూర్చి హుజూర్ (అ) ఇలా తెలిపారు."ఒకసారి, నేను దురూద్ పఠించడంలో పూర్తిగా మునిగిపోయాను, మరో మాటలో చెప్పాలంటే, చాలా కాలం పాటు నేను ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దురూద్‌ను క్రమం తప్పకుండా పంపేవాడిని. ఎందుకనగా దేవుని మార్గాలు చాలా సూక్ష్మమైన మార్గలని నాకు తెలుసు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మధ్యవర్తిత్వం లేకుండా ఆ మార్గాలు సహజంగా లభించవు. ఈ విషయాన్ని అల్లాహ్ తాలా కూడ తెలిపాడు. వబ్‌తఘూ ఇలైహిల్ వసీలత (మాయిదా:36) అలా చాలా కాలం కొనసాగిన తరువాత ఒక దైవ స్వప్నంలో నేను ఒక దృశ్యాన్ని చూశాను. ఇద్దరు వ్యక్తులు నీటి సంచులను తీసుకొని వచ్చారు. మంచినీటిని త్రెచ్చువారు. ఒకరు ఇంటి ముందు నుండి మరొకరి ఇంటి వెనకాల నుండి ఇంట్లోకి ప్రవేశించారు. వారి భుజాలపై తేజస్సుతో నిండిన తోలు సంచులున్నాయి. నీటి సంచులు కాదు, తేజస్సుతో నిండియున్న సంచులు. ఆపై ఇలా అన్నారు. హాజ బిమా సల్లయిత అలా ముహమ్మదిన్ ( హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 131 అనుబంధం) అనగా ఈ తేజస్సుతో నిండిన అనుగ్రహం మీరు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై పంపిన దురూద్ కు ప్రతిఫలం అని అన్నారు.

ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్న అభిమానం. ఈ విధముగా అల్లాహ్ తాలా హుజూర్ (అ)కు అనుగ్రహించాడు. అంతేగాకా నేను కేవలం ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మధ్యవర్తిత్వం వలన మరియు హుజూర్ (స) పై దురూద్ పంపడం వలన, హుజూర్ (స) పట్ల ప్రేమాభిమానాలను కల్గియుండడం వలనే ఈ స్థాయిని పొందాను అనే విషయాన్ని అనేక సందర్భాలలో హుజూర్ (అ) తెలియజేశారు. కావున మీరు ఎలా నన్ను ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వేరు చేసి చూస్తారు?.మొత్తానికి ఈ రోజులలో ప్రత్యేకించి అల్లాహ్‌ను స్మరించుకుంటూ, దురూద్‌ను కూడ అధికముగా పంపండి. అల్లాహ్ తాలా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చేసిన వాగ్దానాల మేరకు ఆయా శుభములను త్వరగా ప్రపంచ వ్యాప్తముగా వ్యాపింపజేయుగాకా!.

ప్రత్యేకించి జల్సా ప్రాంగణంలో ఉన్నప్పుడు, మహిళలు కొంత అవగాహన కలిగి ఉన్న పిల్లలకు జల్సా కార్యక్రమాల సమయంలో నిశబ్దంగా ఉండాలలనే విషయాన్ని తెలియజేయండి. . చిన్న వయసులో చేసే శిక్షణే మనసులో దృఢంగా ఉంటుంది. పిల్లల మార్క్యూలో కూర్చున్న స్త్రీలు కూడా ఎక్కువగా మాట్లాడకుండా ఉండటానికి ప్రయత్నించాలి మరియు కార్యక్రమాలను శ్రద్ధతో వినుటకు ప్రయత్నించాలి. కొన్నిసార్లు పిల్లలు ఎక్కువ శబ్దం చేయకున్నా కూడ వారి పేరుతో తల్లులే ఎక్కువగా మాట్లాడుకుంటున్నారని ఫిర్యాదు అందుతుంది. కావున మహిళలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి.

అదేవిధంగా, భద్రతకు సంబంధించిన విషయంను దృష్టియందుంచుకొని జల్సాలో పాల్గొనే ప్రతి ఒక్కరు స్త్రీలు, పురుషులు వారి చుట్టు ప్రక్కల పరిసరాలపై శ్రద్ధచూపాలి. ఇది ఒక ముఖ్యమైన భద్రతా పద్ధతి. అదేవిధంగా, మీరు మీ ప్రోగ్రామ్‌లలో కనిపించే మార్గదర్శకాలను జాగ్రత్తగా చదవాలి మరియు వాటికి అనుగుణముగా నడుచుకోవాలి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రతి ఒక్కరినీ ఉత్తమ మార్గంలో జల్సా నుండి ప్రయోజనం పొందేలా చేయునుగాకా!. అన్ని చెడుల నుండి రక్షించుగాకా!. తన దయా మరియు కరుణలతో కూడిన వర్షాలను మనపై కురిపించుగాకా!. (ఆమీన్).

# దురాలోచనలు పాపములు.

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు కాలంలో సంభవించిన పలు సంఘటనలు.**

అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లు నుడివెను.

يَاأَيُّهَا الَّذِينَ آمَنُوا اجْتَنِبُوا كَثِيرًا مِّنَ الظَّنِّ إِنَّ بَعْضَ الظَّنِّ إِثْمٌ (الحجرات13)

(అల్ హుజరాత్ : 12) ఓ విశ్వాసులారా! దురాలోచన నుండి సదా దూరముండుము. నిశ్చయముగా కొన్ని దురాలోచనలు పాపములు.

దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. "మానవుడు దురాలోచనలు, అనుమానాలకు పాల్పడినప్పుడు పీడనము మొదలగును. మంచిగా ఆలోచించినచో కొంత దానము చేయు అనుగ్రహము కలుగును. మొదటి అడుగులోనే పొరపాటు చేసినచో గమ్యం వరకు చేరుకొనుట కష్టమగును. దురాలోచన చాలా దుష్టమైన విషయము. అనేక సత్కార్యముల నుండి మానవున్ని దూరము చేయును. అది పెనుభూతమగుచు తుదకు దేవుని గురించి కూడ అతడు అనుమానపడడం మొదలు పెట్టును."

(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 375, ఎడీషన్ 2003 ముద్రణ రబ్వా)

మరో చోట వారిట్లనిరి.

"ఇతరుల అంతరంగికము గురించి మనము ఎట్టి అధికారము కలిగి లేము." (అనగా మనము ఎవరి హృదయము వరకు చేరుకోలేము.) ఇటువంటి అధికారము పాపము. మానవుడు ఒక వ్యక్తిని దుష్టుడిగా బావించును, అనంతరం తాను అతని కంటే హీనముగా మారును. ....త్వరగా అనుమానించుట మంచిది కాదు." (అనుమానించుటలో త్వరపడుట మంచిది కాదు) "మానవులపై అధికారము చెలాయించుట ఒక సున్నితమైన విషయము." (అనగా మేము ప్రజల హృదయముల వరకు చేరుకోగలమని భావించుట చాలా సున్నితమైన, అతి నాజూకైన విషయము.) "ఇది ఎందుకు సున్నితమైన, నాజూకైన విషయమనగా" ఇట్లనిరి. సందేశహరులను, వారి కుటుంబ సభ్యులను అనుమానించినందున అనేక జాతులు నాశనమైనవి."

(మల్ఫూజాత్ సంపుటి 2 పుట 568,569, ఎడీషన్ 2003 ముద్రణ రబ్వా)

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు తమ కాలములో అందరి కంటే ఎక్కువ ఈ విషయమును ఎదుర్కొనిరి. అందుకే ఒక చోట వారిట్లనిరి. "అల్లాహ్ తఆలా నన్ను ఖలీఫా చేసెను. అతడే సదా నాకు సహకరించెను. సదా ఆకాశము నుండి నాకు సహాయము చేయుటకు దేవదూతలను పంపినాడను విషయమును చూపుకోల్పోయిన లేదా జన్మతః అంధుడైన వ్యక్తి మాత్రమే నిరాకరించును. మీరు కూడ ఇప్పుడు విమర్శించి, ఈ విమర్శల ఫలితము ఎలా తేలునో చూడవచ్చును. ఇటువంటి విమర్శలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై కూడ చేయబడినవి. ఒక సారి ఇటువంటి విమర్శయే ఒకరు చేయగా వారిట్లనిరి. (అనగా చందా ఇచ్చుట గురించి) ఇక ముందు జమాఅత్ కొరకు ఒక్క పైసా మీరు చందా ఇవ్వకుము. అప్పుడు దైవ జమాఅత్‌నకు ఏ నష్టము కలుగునో చూడుము." ఇట్లనిరి. నేను వారితో అదే తరహాలో అంటున్నాను. ఇక ముందు జమాఅత్ సహాయమునకు ఒక్క పైసా కూడ మీరు చందా ఇవ్వకుము (తప్పుడు మార్గములో వినియోగించుచున్నారని, వర్తమాన ఖలీఫా తప్పుడు మార్గములో వినియోగించుచున్నారని విమర్శించే వారితో ఇట్లనిరి) "కఠిన పదములను వినియోగించుట నా అలవాటు కాదు. అయినను మీలో ఇసుమంత మంచితనము యున్నను ఒక్క పైసా కూడ జమాఅత్‌నకు చందా ఇవ్వకుమని నేనంటున్నాను. జమాఅత్ పని జరుగుతుందా లేదా అప్పుడు చూడుము. అల్లాహ్ తఆలా పరోక్షముగా నాకు సహకరించును. విధేయులైన వారికి అల్లాహ్ పరోక్షముగా సువార్త వాణి చేయును. వారు ఈ జమాఅత్‌నకు తమ ధనమును త్యాగము చేయుటను గర్వముగా భావింతురు." వారిట్లనిరి. "మా ఈ స్థాయి వైపు సంజ్ఞ చేయుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెలిపినది మీకు గుర్తు లేదా" (అనగా తమ సంతానము అనగా ఐదుగురు పిల్లల గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.) "స్మశానములో సమాధి అగుట గురించి నా భార్య, పిల్లలకు అల్లాహ్ తఆలా మినహాయింపు ఇచ్చెను." (హజ్రత్ ఉమ్ముల్ ముమినీన్, వారి ఐదుగురు పిల్లలు) "వారు వసియ్యత్ చేయకుండానే బహిష్తి మఖ్బరహ్‌లో ప్రవేశింతురు. ఈ విషయము పట్ల విమర్శ చేయు వ్యక్తి దాంబికుడగును." ఇట్లనిరి. "మేము రూపాయలు ఆర్జించే వారము అయినచో ప్రత్యేక గుర్తింపు ఎందుకు ప్రసాదింతురు. వసియ్యత్ చేయకుండానే బహిష్తి మఖ్బరహ్‌లో ప్రవేశించు అనుమతి ఎందుకు ఇత్తురు. మాపై దాడి చేయు వ్యక్తి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై దాడి చేయును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై దాడి చేయు వ్యక్తి అల్లాహ్ తఆలాపై దాడి చేయును. నాకింకా మంచిగా గుర్తున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సారి తోటకు వెళ్లిరి. అప్పుడు వారిట్లనిరి. నాకిక్కడ వెండితో చేసిన సమాధులు చూపబడినవి. ఇవి నీ, నీ కుటుంబ సభ్యుల సమాధులని ఒక దైవదూత నాతో అనెను. అందుకే ఆ భాగము వారి కుటుంబము కొరకు కేటాయించబడినది. కాని ఈ సత్యస్వప్నము ఇలా ముద్రించబడి లేదు." హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లనిరి. ఈ సత్యస్వప్నము ఈ విధముగా ముద్రించబడి లేదు. "కాని ఇలాగే చెప్పినట్లు నాకు గుర్తున్నది. అల్లాహ్ తఆలా మా సమాధులను కూడ వెండితో చేసి చూపెను. వీరు తమ జీవితములో ప్రజల ధనము ఆర్జించుచున్నారని మీరందురు. మేము వారు మరణించిన తర్వాత కూడ వారి ద్వారా ప్రజలకు లబ్ది కలిగింతుమని ప్రజలకు చెప్పెను." మేము లబ్ది కలిగింతుమని అల్లాహ్ చెప్పెను. "అల్లాహ్ మా మట్టిని కూడ వెండిగా మార్చుచున్నాడు. మీ విమర్శల వలన మీ వెండిని కూడ మట్టిగా చేయుచున్నాడు."

ఇట్లనిరి. "సాధారణముగా దాంబికునికి గుప్తముగా మాట్లాడే అలవాటు యుండును. అందుకే నేను బహిరంగంగా ఈ విషయమును ప్రస్తావించితిని. లేనిచో అల్లాహ్ తఆలా కొరకు చందా ఇచ్చి నేను ఇంత చందా ఇచ్చినానని చెప్పుటకు నాకు సిగ్గు కలుగును.....ఒక ప్రశ్న లేవనెత్తినందున విధి లేక నేను చెప్పవలసి వచ్చెను. మొత్తం కుటుంబం చందా కలిపినచో నేను ఆర్జించినానని చెప్పుచున్న దాని కంటే మేమిచ్చిన చందా ఐదు రెట్లు ఎక్కువే అగును. నా భార్య, పిల్లల ద్వారా ఖజానాలో కట్టిన నగదు కూడ దాని కంటే ఎక్కువే యుండును. మేము ఐదు రెట్లు నగదును దాని ఐదవ భాగమును ఆర్జించుటకు కట్టినామని ఏ వివేకి భావించదని నేను అనుకుంటున్నాను. విమర్శించు వారు అల్లాహ్‌తో భయపడవలెను. వారి విశ్వాసము అంతమై, నాస్తికులుగా మారి ధర్మ భ్రష్టులు కాక ముందే తమ సంస్కరణ వైపు దృష్టి సారించవలెను."

(ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 18 పుట 188-189)

ఇలాంటి విమర్శలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై కూడ చేయబడినవి. దీని గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. "మాతో విడిపోయిన వారిలో తమ సోదరులను అనుమానించే అలవాటు కూడ యుండెను. దీని ఫలితమేమైనదనగా జమాఅత్ ధనమును వారు (అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం) స్వంత ఖర్చులకు వినియోగించుచున్నారని వారు విమర్శించిరి. హజ్రత్ గారికి తుది సమయములో ఈ విషయము తెలిసెను.వారు నాతో (అనగా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హుతో) ఇట్లనిరి. "అతిథి గృహము కొరకు వచ్చే ధనమును నేను నా స్వంత ఖర్చులకు వినియోగించుచున్నాని వీరు భావిస్తున్నారు. కాని నా స్వంత ఖర్చులకు ప్రజలు సమర్పించే కానుకలను నేను అతిథి గృహము కొరకు ఖర్చు చేయుచున్నాననే విషయము వీరికి తెలియదు." హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. నేను వారి మనీ ఆర్డర్లను తీసుకొని వచ్చేవాడిని. సత్రమునకు నగదు చాలా తక్కువ వచ్చేది, ఎంత తక్కువ అనగా దానితో పని కొనసాగదని నాకు తెలుసు. హజ్రత్ గారు నాతో ఇట్లనిరి. సత్రము ఏర్పాట్లను నేను వీరికి అప్పగించినచో (అనగా విమర్శించే వారు లేదా సంస్థలో తమను తాము నాయకులుగా భావించేవారు) వీరెన్నడు దాని ఖర్చులను పూర్తి చేయలేరు. కనుక అటులనే జరిగెను. ఇప్పటి వరకు అనుమానపు ఫలితమును అనుభవించవలసి వచ్చుచున్నది. సత్రము ఫండు ఎల్లప్పుడు రుణ భారముతో యుండును."

(అల్‌హకమ్ జూబ్లి నం. 28 డిశంబర్ 1939 పుట 13 సంపుటి 12 నం.31-40)

మేము చాలా మంచిగా ఏర్పాటు చేయగలమని భావించేవారి అనుమాన ఫలితముగా సుదీర్ఘ కాలము వరకు వారు అనుభవించవలసి వచ్చినది. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆలు జమాఅత్ తోడుండెను. ఇప్పుడు జమాఅత్‌నకు లభించిన సౌకర్యము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆల ఫలితమే తప్ప ఎవరి వ్యక్తిగత ప్రయత్నముల ఫలితము కాదు. నేడు దైవానుగ్రహముతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథి గృహము కూడ ప్రపంచములోని ప్రతి దేశములో కొనసాగుచున్నది.

ఆధ్యాత్మికతతో సంబంధమున్న మరో సంఘటన ఇట్లు గలదు. సందేశహరుల జీవితము, వారి తర్వాతి జీవితము, సందేశహరుల హయాంలో జమాఅత్ స్థితి,

వారి తర్వాత జమాఅత్ స్థితికి సంబంధించిన ఒక సంఘటన తెలిపెదను. ప్రపంచములో ఆధ్యాత్మిక క్షీణతను సవరించుటకు, ప్రజలలో ఆధ్యాత్మికముగా ఏర్పడిన బలహీనతలను దూరము చేయుటకు సందేశహరులను అల్లాహ్ ప్రపంచమునకు పంపును. ప్రజలను ఆధ్యాత్మిక ప్రగతి వరకు తీసుకెళ్ళుటకు సందేశహరులు అవతరింతురు. కాని తర్వాత సందేశహరులను విశ్వసించే వారి సంఖ్య పెరిగిన కొద్ది, వారిని విశ్వసించే వారి ఆధ్యాత్మిక అభివృద్ధితో పాటు ప్రాపంచిక అభివృద్ధి కూడ వారికి లభించును. వాస్తవానికి ఇహలోక, ప్రాపంచిక అభివృద్ధి ప్రమాణము సందేశహరుని మరణము తర్వాత చాలా అధికమగును. అల్లాహ్ తఆలా కృపానుసారము సందేశహరుల జీవితములోను, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లోను మనము ఇదే చూచుచున్నాము. కాని ఆధ్యాత్మికముగా సందేశహరుని కాలము ఎంత గొప్ప స్థాయి కలిగియుండునో వారి తర్వాతి కాలము అంత గొప్ప స్థాయి కలిగియుండదు. ఆధ్యాత్మిక ప్రగతి సందేశహరుని కాలములో చాలా పెరగియుండగా, ప్రాపంచిక ప్రగతి చాలా తక్కువ యుండును. అనంతరం అల్లాహ్ తఆలా వాగ్దానముల మేరకు ప్రాపంచిక ప్రగతి లభించును. కాని ఆధ్యాత్మికతలో తగ్గుదల ఏర్పడును.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ఒక చోట ఈ విషయమును వివరించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సంఘటనను ప్రస్తావించిరి. ఇట్లనిరి. "సందేశహరుని మరణము వెంటనే ఆధ్యాత్మికముగా రాత్రి కాలము మొదలగును. కాని ఇహలోక పరంగా సందేశహరుని మరణము తర్వాత సూర్యోదయమును సూచించును. సూర్యోదయమనగా వెంటనే బాహ్య అభివృద్ధి దృశ్యము కనిపించుట మొదలగును. ఇటులనే రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో సంభవించినది. ఇటులనే మసీహ్ నాస్రీ, మూసా కాలములో సంభవించెను. అదే విధముగా ఇప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కాలములో జరిగినది. వారి కాలములో జరిగిన తుది సభలో ఏడు వందల మంది పాల్గొనిరి." (అప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపినది వినదగినది.) హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. "నాకు గుర్తున్నది. వారు విహారము కొరకు బయటికి వెళ్ళిరి. రేతిఛల్లలో మర్రి చెట్టు దగ్గర ప్రజల పెద్ద సమూహమును చూచి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మా పని ముగిసినదని తెలియుచున్నది. ఎందుకనగా ఇప్పుడు విజయము, సఫలమగు సంకేతములు బహిర్గతమైనవి. ఇప్పుడు మా సభలో పాల్గొనుటకు ఏడు వందల మంది వచ్చిరి. ఇది ఎంత పెద్ద విజయమనగా అల్లాహ్ తఆలా నన్ను ఏ కార్యమునకు పంపెనో అది పూర్తి అయినట్లు కనిపించుచున్నది. ఇప్పుడు అహ్మదియ్యత్‌ను ఎవరు అంతము చేయలేరు."

(తఫ్సీరె కబీర్ సంపుటి 9 పుట 340)

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఇది అల్లాహ్ తఆలా మీద వారికి గల నమ్మకము, విశ్వాసము. ఏడు వందల మంది సభలో పాల్గొనడానికి రాగానే ఇప్పుడు అహ్మదియ్యత్‌ను ఎవరు అంతము చేయలేరని అనిరి. ఇప్పుడు అల్లాహ్ తఆలా దయానుసారము ప్రపంచమంతటా అహ్మదియ్యత్ వ్యాపించినది.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. సత్రము ఖర్చు పెరిగి, అధికముగా అతిథులు ఖాదియాన్ రావడం మొదలైనప్పుడు ఈ ఖర్చులను ఎలా పూర్తి చేయగలమను ప్రత్యేక వ్యాకులత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు కలిగినది. కానిప్పుడు అల్లాహ్ తఆలా కృపానుసారము ఒక్క అహ్మది మొత్తం సత్రము ఖర్చును చెల్లించగలడు.

ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భూకంపము గురించి తమ భవిష్యవాణిలను ప్రచురించినప్పుడు అధికముగా అహ్మదీయులు ఖాదియాన్ వచ్చిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ మిత్రులతో కలిసి తోటకు వెళ్లి అక్కడే గుడారములలో విడిది చేయడం మొదలు పెట్టిరి. ఆ రోజులలో అధికముగా ఖదియాన్‌కు అతిథులు రాసాగిరి. ఒక రోజు వారు మా తల్లిగారితో ఇట్లనిరి. ఇప్పుడు డబ్బులు లభించే ఏ స్థితి కనిపించడం లేదు. (ఖర్చులు చాలా అధికమైనవి.) కావున ఎవరితోనైనా రుణము తీసుకోవలెనని నేను భావించుచున్నాను. (ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనిరి) ఎందుకనగా ఇప్పుడు ఖర్చుల కొరకు నగదు లేదు. కొంత సమయము తరువాత వారు జుహ్ర్ నమాజు కొరకు వెళ్లి పోయిరి. తిరిగివచ్చునప్పుడు వారు చిరునవ్వు చిందించుచుండిరి. తిరిగి వచ్చిన తరువాత మొదట వారు గదిలోకి పోయిరి. కొంత సమయము తరువాత బయటికి వచ్చి తల్లిగారితో ఇట్లనిరి. అల్లాహ్ తాలా సంకేతములను వరుసగా చూచినను మానవుడు కొన్ని సార్లు అనుమానించును. అతిథి గృహము కొరకు డబ్బులు లేనందున ఎవరితోనైనా రుణము తీసుకోవాలని నేను భావించితిని. కాని నేను నమాజ్‌కు వెళ్ళినప్పుడు మాసిన దుస్తులు వేసుకున్న ఒక వ్యక్తి ముందుకు వచ్చి ఒక సంచి నా చేతిలో పెట్టెను. అతని పరిస్థితిని చూచి అందులో కొన్ని పైసలు వుండవచ్చునని నేను ఊహించితిని. (బరువుగా యుండెను. నాణెముల వలన దాని బరువు పెరిగినది కొన్ని పైసలు యుండవచ్చును) కాని ఇంటికి వచ్చి దానిని తెరువగా కొన్ని వందల రూపాయలు దానిలో వెలువడినవి. నేటి చందాలకు పోటీగా ఆ రూపాయలు ఏ స్థితి కలిగినవి. నీవు సత్రము ఒక రోజు ఖర్చును ఇచ్చినచో నీకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములోని ఒక రోజు ప్రసాదించబడునని చెప్పినచో ఒక్క రోజు కాదు ఒక్క సంవత్సర ఖర్చును మీరు నాతో తీసుకోగలరు. కాని దైవము కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములోని ఒక్క రోజు నాకు ప్రసాదించగలరని అనును. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో త్యాగము చేసిన వారికి లభించినది నేడు ఎవరికి లభించును.

(తఫ్సీరె కబీర్ సంపుటి 9 పుట 341)

నిస్సందేహముగా త్యాగములు పెరిగినవి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. నేను నా ఖుర్‌ఆన్‌పై ఒక చిన్న సూచన వ్రాసుకొంటిని. సందేశహరుని కాలమును చూచిన వారి హృదయ భావాలను అది విపులముగా తెలుపును. నేను సలాం గురించి సూచన వ్రాసితిని. అనగా ఆ రాత్రిలో శాంతియే శాంతి గలదు. అల్ ఖద్ర్ అధ్యాయ విశ్లేషణలో ఇట్లు వ్రాసిరి. ఆహా! మసీహ్ మౌవూద్ సమయము. అప్పుడు కొందరే యుండిరి. కాని శాంతి యుండెను. తరువాత అల్లాహ్ తఆలా మనకు చాలా అభివృద్ధి ప్రసాదించెను. కాని ఈ అభివృద్ధి మసీహ్ మౌవూద్ కాలమునకు ఎక్కడ పోటీగా నిలువగలదు.

(తఫ్సీరె కబీర్ సంపుటి 9 పుట 340)

నిస్సందేహముగా నేడు ప్రజలు మన మాటలను ఎక్కువ వింటున్నారు. అధిక ప్రజల వరకు మనము చేరినాము. పెద్ద పెద్ద రాజకీయ నాయకులకు, ప్రభుత్వములకు మనము మన మాట వినిపించుచున్నాము. ఆర్థికంగా జమాఅత్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలము కంటే ఎక్కువ గట్టిగా గలదు. నేడు ఒక్కొక్క వ్యక్తి ఇచ్చుచున్న చందా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో ఒక్క సంవత్సరము లేదా రెండు సంవత్సరములలో కూడ అంత చందా వచ్చేది కాదు. అయినను ఈ కాలము ఆ కాలము కంటే ఉత్తమమైనదని ఎవరు అనలేరు. ఆ కాలమును పొందలేము కాని వారి కార్యమును పూర్తి చేయుటకు అదే విధేయత, విశ్వసనీయతతో పని చేయాలని మనలో ఉత్సాహము, ఉద్రేకము యున్నచో ఇప్పటికి మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం దుఆలకు వారసులము కాగలము. ఏ స్ఫూర్తి వారు కలుగజేయ దలచిరో, తమ అనుచరులలో పుట్టించిరో ఆ ఆధ్యాత్మికతలో ప్రగతి సాధించుటకు కృషి చేయవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవిత వివిధ కోణములను తెలుపు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ గారి పలు సూచనలు గలవు. అవి వారి కాలమునకు చెందినవే.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

మీ సమావేశం యొక్క శీర్షిక ఆర్థిక త్యాగం : ఆదర్శగ్రామం సరికాదు.ఈ శీర్షిక సంక్షిప్త అర్థన్ని కల్గి ఉంటుంది.. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు " నా లక్ష్యం, నా ఆకాంక్ష, నా సాధన కేవలం మానవసేవయే." అని తెల్పినందున మీ శీర్షిక "మానవ సేవా కార్యక్రమాలు"గా మార్చినచో బాగుటుంది.

**అన్ని మతాల వారికి, వర్గీయులకు, విభిన్న రూపురేఖలు, జాతులకు చెందిన ప్రజలకు సేవలందించడం జమాఅత్ మరియు మజ్లిస్ అన్సారుల్లాహ్ యొక్క ప్రాథమిక లక్ష్యాలలో ఒకటి. ం ప్రతీ వయోజకుడు (నాసిర్) కేవలం తమ మాటలతో కాకుండా తమ ఆచరణల ద్వారా , మనస్ఫూర్తిగా మానవసేవా కార్యక్రమాలను చేపట్టి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బోధనలను ప్రపంచ వ్యాప్తముగా విస్తరింపజేయుటను తమ ప్రథమ కర్తవ్యముగా భావించుకోవాలి... పేదవారికి సహాయం చేయుటకు ఖర్చు చేయవలెను. ం వారి అవసరాలను దృష్టి యందుచుకోవాలి. ం వారు సద్భావన, సద్బుద్దితో అనాథలు, నిరుపేదలు, వితంతువులకు సేవ చేయుటకు ముందుకు రావాలి.**

## మజ్లిస్ అన్సారుల్లాహ్ హాలెండ్ వార్షిక సమావేశం 2022 సందర్భముగా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బిన్రసిహిల్ అజీజ్ గారి విశ్వాస భరిత సందేశము.

ముకర్రం సదర్ సాహెబ్ మజ్లిస్ అన్సారుల్లాహ్ ది నెదర్లాండ్.....

అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్ ఖాతహు.

నాకు మీ లేఖ అందినది. అందులో ఆర్థిక త్యాగం: ఆదర్శగ్రామం (మాలి ఖుర్బాని: మాడల్ విలేజ్) అనే శీర్శికపై 26–28 ఆగష్టు 2022 వరకు మీరు జాతీయ స్థాయిలో సమావేశం నిర్వహించుకోవడానికి అనుమతిని మరియు మార్గదర్శకాలను కోరినారు. నేను మీరు జాతీయ స్థాయిలో సమావేశాలను జరుపుకోవడానికి అనుమతిని ఇస్తున్నాను. కాని మీ సమావేశం యొక్క శీర్షిక ఆర్థిక త్యాగం : ఆదర్శగ్రామం సరికాదు. ఆర్థిక త్యాగాలకు చెందిన విశాల భావాల దృష్ట్యా ఈ శీర్షిక సంక్షిప్త అర్థన్ని కల్గిఉ ంటుంది. ఇలాంటి ప్రాజెక్టల గురించి చాల వరకు పనులు హ్యూమానిటి ఫస్ట్ మరియు ఐఏఏఏఈల ద్వారా చేపట్టడం జరుగుతుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు " నా లక్ష్యం, నా ఆకాంక్ష, నా సాధన కేవలం మానవసేవయే." అని తెల్పినందున మీ శీర్షిక "మానవ సేవా కార్యక్రమాలు"గా మార్చినచో బాగుటుంది. ఈ శుభప్రదమైన సందర్భములో మజ్లిస్ అన్సారుల్లాహ్ నెదర్లాండ్ సభ్యుల కోసం నా సందేశమేమనగా, అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అవతరణ ద్వారా ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలను మనకోసం సజీవ పరిచాడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో స్పష్టముగా తెలియ జేసిన విషయమేమనగా, వారి (అ) అవతరణ యొక్క ముఖ్యోద్దేశం మరియు ప్రధాన లక్ష్యం మానవ జాతిలో స్వచ్ఛమైన సంకల్పబుద్ధిని కల్గింపజేయడం. తద్వారా మానవులు దేవుని హక్కులతో పాటు దేవుని దాసుల హక్కులను కూడ చెల్లించుటకు పూర్తి స్థాయిలో ప్రయత్నించవలెను. " మానవ సేవ" మానవ జాతి కొరకు ఒక సంపూర్ణ ఆధ్యాత్మిక మరియు సామాజిక సేవ. ఇది మన మత ప్రాథమిక అంశాలలో ఒక ప్రధాన అంశం. అన్ని మతాల వారికి, వర్గీయులకు, విభిన్న రూపురేఖలు, జాతులకు చెందిన ప్రజలకు సేవలందించడం జమాఅత్ మరియు మజ్లిస్ అన్సారుల్లాహ్ యొక్క ప్రాథమిక లక్ష్యాలలో ఒకటి. ఇలాంటి సేవాకార్యక్రమాలలో పాలుపంచుకోవడం సభ్యులందరి సమిష్టి బాధ్యత. ఈ క్రమంలో ఒకరు మరొకరికి సహాయం అందించుకోవాలి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మానవజాతికి అందించిన మరియు మనం ఆచరించడం కోసం మనకోసం వదిలిన ప్రేమానురాగాలు, శాంతి సామరస్యత, కరుణా, ప్రవితతో కూడిన సందేశాలు మనకోసం ఒక అహర్నదకరమైన మార్పుకు తోడ్పడుతున్నాయి. కావున మనం మన చుట్టు ప్రక్కల పరిసరాలను గమనిస్తూండాలి. నేడు ముసల్మానులు ఇస్లాం బోధనలను ఏ స్థాయిలో ఆచరిస్తున్నారో చూడాలి. వాటిని శ్రద్ధగా పరిశీలించినో తప్పకుండా నిరాశ నిస్పృహలే కనిపిస్తుంటాయి. ముసల్మానులు సన్మార్గంను వీడినారు. అల్లాహ్ తాలా మ న ప్రియతమ దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఏ లక్ష్య సాధనాల కోసం అవతరింపచేశారో వాటిని సాధించుటలో విఫలం చెందారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అవతరణ ద్వారా ఇస్లాం యొక్క ప్రాథమిక అంశాలను మరియు సిద్ధాంతాలను మరొసారి పునరుద్దరించారు. కావున మన ప్రథమ కర్తవ్యమేమనగా మనం ముందు ఆ లక్ష్యసాధనను అర్థం చేసుకోవాలి. ఆ తరువాత మనం మన సామార్థ్యాలకు అనుగుణంగా ఆయా లక్ష్యాలను నెరవేర్చుటకు ప్రయత్నించాలి. ప్రతీ వయోజకుడు (నాసిర్) కేవలం తమ మాటలతో కాకుండా తమ ఆచరణల ద్వారా , మనస్ఫూర్తిగా మానవసేవా కార్యక్రమాలను చేపట్టి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బోధనలను ప్రపంచ వ్యాప్తముగా విస్తరింపజేయుటను తమ ప్రథమ కర్తవ్యముగా భావించుకోవాలి. నిస్సహాయులకు చేయూతను అందించుటకు వయోజకులు ఎల్లప్పుడు కృషి చేస్తుండాలి. ప్రజలందరి అభ్యున్నతికి, శ్రేయస్సుకు కృషి చేయుటకు ప్రయత్నించ వలెను. పేదవారికి సహాయం చేయుటకు ఖర్చు చేయవలెను. వారి అవసరాలను దృష్టి యందుచుకోవాలి. వారు సద్భావన, సద్బుద్దితో అనాథలు, నిరుపేదలు, వితంతువులకు సేవ చేయుటకు ముందుకు రావాలి. మానవ సమాజ అభ్యున్నతి కొరకు ఎల్లప్పుడు నిండు మనస్సుతో పాటుపడాలి. ఈ ప్రయత్నాలు కేవలం మీ విశ్వాసాలను పటిష్టం చేయడమే గాకుండా ఇస్లామీయ బోధనల పట్ల అవగాహన లేని అన్యమతస్థుల వరకు మీరు చేరుకోవడానికి దొహదపడుతాయి. అర్హులను చేస్తాయి. ఇలాంటి కార్యాచరణలు, కార్యక్రమాలు మిమ్ములను అల్లాహ్ దృష్టిలో ఒక నిజమైన సహాయకుడిగా ప్రవేశపెట్టుతాయి. అలా మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బోధనలను ఆచరణాత్మకముగా కూడ అనుసరించగలుగుతారు.

ఇలాంటి కార్యక్రమాలను చేపట్టు భాగ్యమును అల్లాహ్ తాలా మీకు ప్రసాదించుగాకా!. మీ వార్షిక సమావేశాలను అన్ని విధాలుగా విజయవంతం చేయుగాకా!. తద్వారా మీరు వివిధ కార్యక్రమాలు మరియు కార్యాచరణల నుండి ప్రయోజనాలను పొందుదురు గాకా!. ఆమీన్.

వస్సలాం, ఇట్లు
మిర్జా మస్రూర్ అహ్మద్
ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్

---

(**1వ పేజి తరువాత....**) ఒక్కొక్క విగ్రహాన్ని పగల గొడుతూ **ఖుల్ జాఅల్ హఖ్ఖు వ జహఖల్ బాతిలు ఇన్నల్ బాతిల కాన జహూఖ** అని పారాయణం చేసేవారు. ఈ ఖుర్ఆన్ కరీం యొక్క మహత్యమేమనగా, కాబాలో ఉన్నటు వంటి విగ్రహాలను పారవేయు సందర్భం కోసం అవతరింపజేసిన సూక్తి కవితను పోలినట్లు ఉన్నది. ఇలాంటి సంతోష సమయంలో మానవుని స్వభావం కవిత్వం వైపు పరుగెడు తుంది. ఖుర్ఆన్ కవిత్వం కాదు. కాని ఆ సూక్తి యొక్క కొన్ని పదాలు కవిత్వపు మాధుర్యంను కల్గియున్నాయి. ఈ సూక్తి ఒకవేళ దీని ప్రారంభములో ఉన్నటు వంటి ఖుల్ అనే పదాన్ని తొలిగించినచో కవిత్వపు స్థాయిని కల్గియుంటుంది. **జాఅల్ హక్కు వ జహఖల్ బాతిలు** ఒక పంక్తి అయినచో **ఇన్నల్ బాతిల కాన జహూఖ** మరొక పంక్తిని తలపిస్తుంది. కాని ఖుల్ అనే పదం ఆ సూక్తిని కవిత్వపు రూపం నుండి వేరుచేసింది. అయినా కూడ ఆ సూక్తిని పఠించే సందర్భము వచ్చినప్పుడు నిజానికి ఈ సూక్తిని ఖుల్ అనే పదం లేకుండా చదివినప్పుడు ఆ సమయంలో ఈ సూక్తి ఎంతో వైభవ భావాన్ని కల్గియుండడమే గాకుండా ఒక మహత్య వాక్యపు ప్రభావాన్ని కూడ నింపుతుంది. అట్టి ఆనందమయ సందర్భమునకు అనుకూల స్థితిని కల్గియున్నది. **జాఅల్ హఖ్ఖు వ జహఖల్ బాతిలు ఇన్నబాతిల కాన జహూఖ.** రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సూక్తిని పారాయణం చేస్తుండగా విన్న అనుచరులు ఏ విధముగా గొంతును కలుపుతూ ఈ సూక్తిని పారాయణం చేసి ఉండవచ్చునో. వారి విశ్వాసం అనుక్షణం ఏ విధముగా పెరుగుతూ పోయిందో దాని అంచనాను అనుచరుల ఉత్సాహంను బట్టియే అంచనా వేయగలము.

(తఫ్సీరే కబీర్ సంపుటి 4, పుట 377, ప్రచురణ 2010 ఖాదియాన్.)

(**2వ పేజి తరువాత....**)

ం మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని పునరుద్దరణ కర్తగా, సంఘసంస్కర్తగా, మార్గదర్శకునిగా, మసీహ్ ప్రతిరూపంగా, చాయ ప్రవక్తగా, పరోక్ష ప్రవక్తగా, ప్రవక్తగా, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చాయ ప్రవక్తగా, చివరికి దేవునిగా కూడ ప్రకటన చేశాడు.

ం ఖాదియానీయులే స్వయముగా ముస్లింలను ముస్లింగా భావించరు. వారి దృష్టిలో ముసల్మానులు కాఫిర్లు. మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని తన పుస్తకమైన తజ్కిరహ్ పుట 159లో "నా సందేశం చేరిన వారందరిలో ఎవరైతే నన్ను విశ్వసించరో వారు ముసల్మానులే కాదని, దేవుని దృష్టిలో వారు శిక్షకు అర్హులని అల్లాహ్ తాలాయే నాకు తెల్పినాడు " అని ఒక ఫత్వాను జారి చేశారు.

ం మరొకచోట మిర్జాగారు ఇలా వ్రాసారు: ఇక్కడ స్పష్టమైన విషయమేమనగా ఇతడు దేవుని దూత, దేవుని అవతారుడు, దేవుని న్యాసవంతుడు, దేవుని నుండి వచ్చినవాడు, కావున ఇతడు తెల్పునట్టి విషయాలను విశ్వసించుడు, ఇతని శత్రువులు నరకవాసులు అని నా గురించి పదే పదే దైవవాణులలో పేర్కొనడం జరిగింది.

(రిసాల దఅవతే ఖౌమ్, రుహాని ఖజాయిన్ 11, పుట 62, అనుబంధం)

ం ఒకవేళ ఈ విపత్తును ఇక్కడే అంతమొందించనిచో వారు ప్రభుత్వానికి తప్పుడు సమాచారంను అందించి ముసల్మానుల మస్జిద్లను మరియు సంస్థలను ఆధీనపర్చుకునే రోజులు కూడ త్వరలోనే వస్తాయి.

కావున ఈ ఆరోపణలన్నింటికి ఇన్షా అల్లాహ్ మేము రాబోయే సంచికలో సమాధానాలను పేర్కొంటున్నాము. (మన్సూర్ అహ్మద్ మస్రూర్).

**చందా సదర్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య లేదా జమాఅత్ కొరకు కాదు. అది కేవలం అల్లాహ్ తాలా యొక్క ప్రేమాభిమానాలను, ప్రీతిని పొందడానికి మాత్రమే. ఎందుకు? అనే ప్రశ్న నవయువకులలో సాధారణముగా తలెత్తుతున్న అంశం. కావున మీరు ఆ ఎందుకు? అనే ప్రశ్నకు సమాధానంను ఇవ్వవలసి ఉంటుంది.**

---

**షూరఅ తీర్మాణాలకు అనుగుణంగా నడుచుకోవడం లేదు లేదా షూరఅ తీర్మాణాలను ఆచరించడంలో కొందరికి భయాందోళనలు కలుగుచున్నచో దాని అర్థం వారు వాస్తవానకి ఖలీఫతుల్ మసీహ్ తీర్మాణాలను తిరస్కరిస్తున్నారు. ఎందుకనగా షూరఅ లో  చేయబడిన తీర్మాణాలకు ఖలీఫతుల్ మసీహ్ యే అనుమతిని ఇస్తారు.**

---

## హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో పశ్చిమ కెనాడకు చెందిన మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య  విద్యార్థుల ఆన్‌ఆలైన్ సమావేశ కార్యక్రమం. మరియు హుజూర్ అన్వర్ గారి అమూల్యమైన సూచనలు, సలహాలు.

అంతర్జాతీయ్య అహ్మదియ్య ముస్లిం జమాఅత్ నాయకులు హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 23 అక్టోబర్ 2021వ తేదిన పశ్చిమ కెనడాకు చెందిన (ఖుద్దాముల్ ) అహ్మదియ్య యువ విద్యార్థులతో ఆన్‌లైన్ భేటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం కోసం హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇస్లామాబాద్(టిల్‌ఫోర్డ్)లోని ఎం.టి.ఏ స్టూడియోలో ఆసీనులైనారు. ఈ కార్యక్రమములో పాల్గొనే 115 మంది విద్యార్థులు కెనడాలోని కెలిగేరికి చెందిన బైతున్నూర్ మస్జిద్ నుండి ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. ఈ కార్యక్రమము ఖుర్‌ఆన్ పారాయణం ద్వారా ప్రారంభించడమైనది. ఆ తరువాత విద్యార్థులు హుజూర్ అన్వర్‌ను కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు.

**ఒక విద్యార్థి ప్రశ్న: హుజూర్ కొందరు విద్యార్థులు తమ డిగ్రిని పూర్తి చేసుకున్న తరువాత కూడ విద్యార్థులకు నిర్ణయించిన ప్రకారమే చందాలను చెల్లిస్తున్నారు.**

హుజూర్ అన్వర్ గారి సమాధానం: ఒకవేళ అట్టి యువకులు ఏదేని పని చేయుచున్నచో, వారికి స్కాలర్ షిఫ్ లేదా అలవెన్స్ లేదా జేబు ఖర్చుల కోసం క్రమం తప్పకుండా ఏదేని మొత్తం లభిస్తున్నచో వారు అందుకు అనుగుణముగానే చందాను చెల్లించవలెను. ఆధాయంలేనివారు, తల్లిదండ్రుల నుండి గాని స్కాలర్ షిఫ్ గాని లభించని వారు (విద్యార్థుల ప్రమాణికంగానే చందాను చెల్లించవచ్చును. ) కొంతమంది రిసర్చ్ విద్యార్థులు ఉంటారు. వారికి చిన్న మొత్తంలో స్కాలర్ షిఫ్ లేదా ఖర్చుల నిమిత్తం నగదు లభిస్తుంది. వారు ఆ మొత్తానికి అనుగుణముగా చందా చెల్లించవలెను. అంతేగాకా ఒకవేళ మీరు సంపాదిస్తున్నచో అట్టి ప్రామాణి కంగానే చందాను చెల్లించినచో బాగుంటుందని, ఎందుకనగా మీరు ఈ చందాను సదర్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య కు గాని లేదా జమాఅత్‌కు గాని ఇవ్వడంలేదు. కేవలం అల్లాహ్ తాలా ప్రీతిని, ప్రేమను పొందడానికి మాత్రమే చెల్లిస్తున్నారని మీరు వారికి చెప్పవచ్చును. ఇది ఖుర్‌ఆన్ ఆదేశాలలో ఒక ఆదేశం. ఖుర్‌ఆన్ కరీం ప్రారంభంలోనే పేర్కొనబడిన ఆదేశాలలో ఒక ఆదేశం ఇది. ఒకవేళ వారు మేము కేవలం రోజువారి ఖర్చుల వరకే సంపాదించుకుంటున్నాము. కావున వేము ప్రామాణికంగా చందాను చెల్లించలేమని సదర్ గారికి విన్నతి పంపినచో సదర్ గారు ఖుద్దాముల్ అహ్మదియ్య చందాలో వెసలుబాటు కల్పించగలరు. ఒకవేళ జమాఅత్ పరమైన చందా అయినచో  ఫలాన ఫలాన కారణాల వలన నేను ప్రామాణికంగా చందాను చెల్లించలేక పోతున్నానను అని వారు జమాఅత్ వ్యవస్థ నుండి అనుమతిని పొందవచ్చును.  మనం వారికి నచ్చజెప్ప గలము, అర్థమయ్యే విధముగా చెప్పగలము, అంతేగాని వారిని బలవంత పెట్టలేము. వారు అల్లాహ్ ప్రీతి కోసము, అతని ప్రేమను పొందడం కోసవే చందాలను చెల్లిస్తున్నారనే విషయాన్ని మనం ఒకవేళ వారికి నచ్చజెప్పినచో, ఎందుకంటే మీ శ్రేయస్సు కోసం మీరు చందాలను చెల్లించండి, జమాఅత్ రోజువారి ఖర్చుల కోసం చందాలను చెల్లించండి అని అల్లాహ్ ఆదేశించినందున ఈ విషయాన్ని వారికి నచ్చజెప్పినచో, ఈ చందా ఒక మంచి పని కోసం ఖర్చు చేయబడుతుందని వారికి తెలియజేసినచో వారు తప్పకుండా చందాలను చెల్లిస్తారు. అందుకే ముందుగా మీరు ఈ చందాలు ఎక్కడెక్కడ ఖర్చు చేస్తున్నామనే విషయాన్నివారికి  నచ్చజెప్పాలి.  తహ్‌రీకే జదీద్ యొక్క క్రొత్త సంవత్సరపు ప్రకటన చేస్తున్నప్పుడు నేను కొన్ని సార్లు ఈ చందాలను ఆఫ్రికాలో ఫలాన లక్ష్యసాధనాల కోసం, ఫలాన లక్ష్య సాధన కోసం ఖాదియాన్‌లో లేదా ఇండియాలో ఖర్చు చేస్తున్నామని వివరిస్తుంటాను.  లేదా ప్రపంచంలోని ఇతర దేశాలలో (ఖర్చు చేస్తున్నామని తెల్పుతుంటాను. ) ఆ తరువాత చాలా మంది మీ జుమా ప్రసంగం విన్న తరువాత మనం చందాలు ఎందుకు ఇవ్వాలి? అనే విషయంలో స్పష్టత వచ్చింది కావున ఇక నుండి మేము మా సామర్థ్యం మేరకు  ప్రామాణికంగా చందాలను చెల్లిస్తాము అని లేఖలు వ్రాస్తుంటారు. అందుకే వారిని తప్పుబడుతూ,  వదిలి వేయకుండా వారిపై ఉన్నటు వంటి బాధ్యతలు ఏమిటి? వారు ఎందుకు చందాలు చెల్లించాలి? అని మీరు వారికి నచ్చజెప్పండి. క్రొత్త తరం యువకులలో ఈ ప్రశ్న సాధారణముగా తలెత్తుతుంది. కావున వారి ఈ ప్రశ్నకు మీరు సమాధానం చెప్పాలి. మీరు వారి ప్రశ్నకు పరిష్కారం చేపాలి.

**మరొక విద్యార్థి ప్రశ్న: కొన్ని సందర్భాలలో కొందరు జమాఅత్ వ్యవస్థకు వ్యతిరేకంగా మాట్లాడడాన్ని మేము వింటూంటాము. అలాంటి సందర్భాలలో మేము ఏమి చేయాలి?.**

హుజూర్ అన్వర్ గారి సమాధానం: చూడండి! ముందుగా గుర్తుంచుకోవలసిన విషయమేమనగా పదవిదారులు తమను తాము సంస్కరించుకోవాలి. వారు చేసే పనులు ఖుర్‌ఆన్ బోధనలకు అనుగుణముగా ఉన్నాయా? అల్లాహ్ తాలా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలకు అనుగుణముగా ఉన్నాయా? లేదా? అని చూసుకోవాలి. ఒకవేళ పదవి దారులు సరిగా ఉన్నచో, దైవభీతితో తమ బాధ్యతలను నెరవేర్చు చున్నచో వారిని చూసి చూడనట్లుగా వదిలి వేయాలి. అలాంటప్పుడు పదవిదారులకు వ్యతిరేకముగా మాట్లాడువారే దోషులవుతారు. కొన్ని సందర్భాలలో పదవి దారుల నడవడిక ద్వారా కొంతమందికి పదవిదారులపై అభ్యంతరాలు వెలువడుతాయి. అందుకే ఇక్కడ ముందుగా పదవి దారులు తమ వైపు నుండి జమాఅత్ సభ్యులకు ఎలాంటి వ్యతిరేకత కలుగకుండా నడుచుకోవాలి. పదవి దారులపై వారికి ఎందుకు ఫిర్యాదులుంటాయి?. వారికి వ్యతిరేకముగా ఎందుకు మాట్లాడుతుంటారు?. అందుకు కారణం వారి వ్యవహారశైలి. అందుకే ఫిర్యాదులు వస్తాయి. పదవిదారుల నడవడిక వలన వారు  జమాఅత్ వ్యవస్థకు వ్యతిరేకముగా మాట్లాడుతుంటారు. కావున ఒకవేళ వ్యతిరేకించు వారు మీ సమీప మిత్రులైనచో మీరు వారికి ఇది మంచి పద్ధతి కాదని, ఒకవేళ నీకు ఏ పదవి దారునిపై ఏదైన కోపం ఉన్నాకూడ నీవు అలా జమాఅత్ వ్యవస్థకు వ్యతిరేకముగా మాట్లాడకూడదు , మీ పరస్పర భేదాభిప్రాయాలను పరిష్కరించు కోవచ్చును. లేదా నీవు వారిపై అధికారులకు గాని లేదా వర్తమాన ఖలీఫా వరకు గాని ఆ విషయాన్ని ఫిర్యాదు చేయవచ్చును అని నచ్చ జెప్పవచ్చును. అయినా కూడ వారు వినకుండా అదే విధముగా జమాఅత్‌కు వ్యతిరేకముగా మాట్లాడుచున్నచో వారి కోసం దుఆలు చేయండి. కొంత సమయం వరకు అనగా వారు చేస్తున్నది తప్పు అని తెలుసుకునేంత వరకు, మరియు వారి తప్పిదం వలన ఒక మంచి మిత్రుడిని కోల్పోయామనే భావన వారిలో కలిగేంత వరకు వారి నుండి దూరంగా ఉండండి. అలా దూరం ఉంటూనే వారి కోసం దుఆలు చేయండి. ఒకవేళ ఈ వ్యవహారం వలన జమాఅత్‌కు చెడ్డపేరు వస్తుందని లేదా జమాఅత్‌కు నష్టం కల్గుతుందని మీరు భావించినచో మీరు వెంటనే ఉన్నతాధికారులకు ఫలాన ఫలాన వ్యక్తులు కేవలం పదవి దారులకు వ్యతిరేకంగా కాకుండా జమాఅత్‌కు కూడ వ్యతిరేకముగా మాట్లాడుతున్నారనే విషయాన్ని తెలియ జేయండి. ఇది మీ బాధ్యత. కాని ముందుగా వారికి నచ్చజెప్పండి. ఒకవేళ వారు మీ సమీప మిత్రులైనచో మీరు చేస్తున్న పని మంచిపని కాదని, ఇది మాట్లాడే విధానం కాదని, దీని వలన జమాఅత్‌కు ఎలాంటి నష్టం వాటిల్లదని మీకే నష్టాన్ని చేకూర్చుతుందని అందుకే ఇకపై ఇలాంటి పనులను వదిలివేయాలని వారికి సున్నితముగా అర్థమయ్యేలా చెప్పండి.  ఇలా కూడ మనం వారికి నచ్చజెప్ప వచ్చును. ఒకవేళ వారు తౌబ చేయుటకు సిద్ధముగా లేనిచో మీరు వారి సాన్నిహిత్యంను వీడండి. కాని వారిని మొత్తానికే వదిలి వేయకండి. వారు మార్గభ్రష్టులు కాకుండా కాపాడమని అల్లాహ్ తాలాతో వారి కోసం దుఆలు చేయండి.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 14 SEP 2023 Issue No. 37.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

**మరొక విద్యార్థి ప్రశ్న: ఈ మహామ్మారి కారణంగా మన జీవితంలో చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. కొన్ని ప్రయోజనాలు కూడ కలిగాయి. ఉదా॥ హుజూర్ అన్వర్ తో తరగతుల ద్వారా భేటి అయ్యే భాగ్యము కల్గింది. ఇప్పుడు కూడ కల్గుచున్నది. హుజూర్ మీ అభిప్రాయం మేరకు మనమందరం ఎప్పుడు ప్రత్యక్షముగా కలుసుకోగలము?**

హుజూర్ అన్వర్ గారి సమాధానం: చూడండి! మీరు కెనడాలోని కేలిగిరిలో కూర్చొని ఉన్నారు. ఇక్కడి నుండి సుమారు 8వేల కిలోమీటర్ల దూరంలో. అంతకు మించి కూడ ఉండవచ్చును. కావున మీరు ఎప్పుడు లండన్ వచ్చినా కూడ నన్ను కలుసుకోవచ్చును. నేను జమాఅత్ సభ్యులతో వ్యక్తిగతమైన భేటిలను కూడ నిర్వహిస్తున్నాను. కాని ఆ భేటి కార్యక్రమానికి భిన్నముగా ఇదొక నూతన కార్యక్రమము. ఈ మార్గమును అల్లాహ్ తాలా మనకోసం తెరిచాడు. మనం ఈ మార్గము ద్వారా ప్రయోజనం పొందుతున్నాము. అంతమాత్రమున ఆ భేటి కార్యక్రమమును వదిలి వేయలేము. అది కూడ కొనసాగుతుంది. ఒకవేళ నేను మిమ్ములను కలవడానికి కెనడా ఎప్పుడు వస్తున్నాను అని మీరు అడిగినచో అది అల్లాహ్‌కే బాగుగా తెలుసు. ఇక నీ విషయానికి వచ్చినచో నీవు ఎప్పుడైనా లండన్‌కు వచ్చి నన్ను కలువవచ్చును. ఇస్లామాబాద్‌లో కలువచ్చును. లండన్‌లో కాదు. సరేనా.....!.

**మరొక విద్యార్థి ప్రశ్న: కొన్ని సందర్భాలలో నిజానికి ఒక విషయంలో ముందే ఒక తీర్మాణం చేయబడి ఉన్నప్పటికి ఒక పదవిదారుడు ఆ విషయంలో ఆ తీర్మాణాన్ని అనుసరించ డానికి భయపడు తుంటాడు. ఉదా॥ మజ్లిసే ఆమిలాలో... ఇలాంటి పరిస్థితులలో హుజూర్ అన్వర్ గారి మార్గదర్శనం ఏమిటి?.**

హుజూర్ అన్వర్ గారి సమాధానం: చూడండి! నేటి ప్రపంచంలో మనం ప్రజాస్వామ్యాన్ని అనుసరిస్తున్నాము. కావున మజ్లిసే ఆమిలా ఏదేని తీర్మాణం చేసినప్పుడు మనం దానిని ఆచరించుటకు ప్రయత్నించాలి. అందుకు కట్టుబడి ఉండాలి. ఒకవేళ ఏదేని నిర్ణయం షూరఅలో తీసుకోబడినచో, అలా షూరఅలో తీసుకోబడిన నిర్ణయాలను ఖలీఫతుల్ మసీహ్ సన్నిధికి ఒక అభిప్రాయ సూచనగా పంపుతారు. అలా మీ అభిప్రాయ సూచనలన్నియు నా వద్దకు చేరుకుంటాయి. నా అనుమతి లభించిన తరువాత వాటిని ఆయా జమాఅత్‌లకు లేదా అధికారవర్గానికి ఆచరింవ జేయడానికి తిరిగి పంపించబడుతుంది. ఒకవేళ వారికి షూరఅ నిర్ణయాలను అమలువర్చు విషయంలో ఏదేని భయాందోళనలు ఉన్నచో దాని అర్థం వారు ఖలీఫతుల్ మసీహ్ తీర్మాణాలను స్వీకరించడానికి సుముఖముగా లేరని అర్థం. ఒకవేళ వారు ఖలీఫతుల్ మసీహ్ తీర్మాణాలను వ్యతిరేకిస్తున్నచో వారు అహ్మదీయులై ఏం ప్రయోజనం?. కొన్ని సార్లు కొందరు ఇవి సరైన తీర్మాణాలు కావనిఅంటూ ఉంటారు. సరైన తీర్మాణాలు అనగా ఖుర్ఆన్ కరీం ప్రకారంగా ఉన్న తీర్మాణాలు. ఇస్లామీయ బోధనల ప్రకారం ఉన్న తీర్మాణాలు, సున్నత్ ప్రకారంగా ఉన్న తీర్మాణాలు. సరైన (మఅరూఫ్) అనే పదాన్ని ఖుర్ఆన్ కరీం కూడ ఉచ్చరించింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి ఒకసారి ఇలా తెలిపారు. వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన తీర్మాణాలలో సరైనవి, సరిలేనవి అని ఏదైన పట్టికను తయారు చేశారా?. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తీర్మాణాలలో ఏవి అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణముగా ఉన్నాయి? మరియు సరైనవి? ఏవి సరికానివి? . ఇందుకు వారి వద్ద ఎలాంటి సమాధానం ఉండదు. అందుకే సరైనవి అని అర్థం చేసుకోవడంలో వారు పొరపాటు పడుతుంటారు. సరైనవి (మఅరుఫ్) అనగా ఖుర్ఆన్ కరీం ఆదేశాలకు అనుగుణముగా ఉన్నవి. ఖుర్ఆన్ కరీంకు అనుగుణముగా ఉన్నవి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలకు అనుగుణముగా ఉన్నవి. నేటి కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధనలకు అనుగుణముగా ఉన్నవి. ఏ ఖలీఫా కూడ వారికి భిన్నముగా ఏదేని తీర్పు ఇచ్చిఉంటాడని నేను భావించడం లేదు. కావున ఎవరైతే షూరఅ నిర్ణయాలను ఆచరించడానికి వెనుకంజ వేస్తారో లేదా షూరఅ నిర్ణయాలను ఆచరించడానికి భయపడుతారో వారు వాస్తవానికి ఖలీఫతుల్ మసీహ్ తీర్మాణాలను వ్యతిరేకిస్తున్నట్లు అర్థం. ఎందుకనగా షూరఅ యొక్క నిర్ణయాలను ఖలీఫతుల్ మసీహ్‌యే ఆమోదిస్తారు.

**మరొక విద్యార్థి ప్రశ్న: సూర్యుడు పశ్చిమం నుండి ఉదయిస్తాడు అని భవిష్యవాణి ఉన్నది. కావున ఈ ఘటన ఏ కాలంలో సంభవిస్తుంది? ఈ క్రమంలో ఒక అహ్మదీడిగా మాపై ఎలాంటి బాధ్యతలు ఉన్నాయి?.**

హుజూర్ అన్వర్ సమాధానం: ఇందుకు ఖచ్చితమైన సమయాన్ని చెప్పలేము. ఇదొక భవిష్యవాణి. ఇన్షా అల్లాహ్ ఇది తప్పకుండా దాని సమయంలో పూర్తి అవుతుంది. కాని మన బాధ్యతలు ఏమిటనగా, మనం మన దుఆల ద్వారా, మన ఆచరణల ద్వారా, మన విజ్ఞానం ద్వారా మన లక్ష్యాలను త్వరత్వరగా సాధించుకోవాలి. ఒక విధముగా చెప్పదలచినచో మన కాలంలోనే పూర్తి చేసుకోవాలి. మనం ఈ భవిష్యవాణిని మన కాలంలోనే పూర్తి గావడాన్ని చూడవచ్చును. ఇందులో ఎలాంటి సందేహం లేదు. ఒకవేళ మీరు అల్లాహ్ సన్నిధిలో మోకరిల్లిచూ, 5 పర్యాయపు నమాజ్‌లను సమయం ప్రకారం సల్పుచూ, ఆ భవిష్యవాణి పూర్తి గావడాన్ని చూసే భాగ్యాన్ని కల్పించమని మీరు అల్లాహ్ తాలాతో దుఆలు చేసినచో అవకాశం లభించును. మీ ప్రతి పని, ఇస్లామీయ బోధనలకు మరియు ఖుర్ఆన్ కరీం బోధనలకు అనుకూలంగా ఉన్నచో అధిక అహ్మదీయులు కూడ అందుకు అనుకూలంగా నడుచుకుంటున్నచో ఆ భవిష్యవాణినిమన కాలంలోనే పూర్తి గావడాన్ని చూడవచ్చును. ఒకవేళ ఇప్పుడు చూడలేక పోయినచో అల్లాహ్ తాలా కోరుకున్నప్పుడు అట్టి సమయానికి అనుకూలంగా ఆ భవిష్యవాణిని పూర్తి చేస్తాడు.

**మరొక విద్యార్థి ప్రశ్న: కొన్ని పాపములు అనగా ఉద్దేశపూర్వకముగా నమాజ్‌లను వదిలివేయడం వంటివి మరియు కొన్ని పెద్ద పాపములు ఉదా॥ హత్యలు, దోపిడి వంటివి ఒకే పరిదిలోకి వస్తాయా?.**

హుజూర్ అన్వర్ గారి సమాధానం: ఒకరిని హత్య చేయడం, లేదా దోపిడి దొంగతనం వంటి పాపాలు ఇతరుల హక్కులను హరించివేయు పాపాల వంటివి. లేదా ఇతరుల పట్ల కౄరముగా ప్రవర్తించడంతో సమానం. ఇకపోతే నమాజ్‌ను వదిలివేయడం, ఉపవాసాలను పాటించకపోవడం అది కూడ ప్రత్యేకించి ఎలాంటి కారణం లేకుండా వీడడం ఒక స్వచ్ఛమైన ముసల్మానుడిపై విధించిన అల్లాహ్ ఆదేశాలను లెక్కచేయకపోవడం అనబడుతుంది. నాకు సంబంధించిన అంశాలకు చెందిన పాపాలను, దేవుని హక్కులను చెల్లించు విషయంలో జరిగిన తప్పిదాలను, ఇతరులకు ఎలాంటి నష్టం కల్గించని తప్పులను నేను క్షమిస్తాను కాని , దేవుని దాసుల హక్కులను హరించి వేయు విషయాలను తప్పులను, పాపాలను నేను క్షమించను అని అల్లాహ్ తాలాయే స్వయముగా తెల్పుచున్నాడు. ప్రజల హక్కులను హరించివేసినచో నేను మిమ్ములను క్షమించను అని తెల్పుచున్నాడు. అందుకే హత్యలు, దొంగతనాలు నమాజ్‌ను వదిలివేసిన పాపాల కంటే పెద్ద పాపాలుగా పరిగణించబడుతాయి.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు. నమాజ్ ప్రజలపై విధిగావించ బడింది. అందుకే దేవుని హక్కులను, అతని దాసుల హక్కులను చెల్లించమని ఎల్లప్పుడు మేము మీకు చెబుతున్నాము. కొన్ని సందర్భాలలో మీరు నమాజ్ చేస్తున్నప్పుడు ఇతరుల వట్ల ఏదో తప్పు జరుగుతున్నందున వారు సహాయం కోసం పిలుస్తుంటారు. అలాంటప్పుడు మీరు నమాజ్‌ను వదిలి వారికి సహాయం చేయుడానికి వెళ్ళవలెను. ఇందుకు ప్రాధాన్యతను ఇవ్వాలి. ఈ విషయం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒక హదీస్‌లో గలదు. నిజానికి దాసుల హక్కులను చెల్లించడం చాలా ముఖ్యం. మీరు నమాజ్ చేయడం, ఉపవాసాలను పాటించడం వంటి వాటితో మీరు కేవలం మీ విధులను చెల్లించడంతో పాటు మిమ్ములను మీరు సంస్కరించుకోవాలి. వాటి సహాయంతో మీరు మీ ఆధ్యాత్మికతలో, సత్కార్యములలో, నిష్టాపరతలో అభివృద్ధిని సాధించాలి.

**మరొక విద్యార్థి ప్రశ్న: తనతో చదువుకుంటున్న తన తోటి విద్యార్థులకు ఇస్లాం సందేశాన్ని ఎలా అందించాలి?.ప్రత్యేకించి ఇక్కడి నాస్తిక వాతవరణంలో, వీరు మతాన్ని చాలా అనవసర అంశంగా చూస్తుంటారు.**

హుజూర్ అన్వర్ గారి సమాధానం: దీనిని వారు అనవసరం అంశంగా చూనస్తున్నచో, ఈ అంశంను గూర్చి విద్యార్థులు కూడ మీతో మాట్లాడడానికి సిద్ధముగా లేకున్నచో వారి మనస్సులను మార్చమని మీరు అల్లాహ్ తాలాతో వారి కోసం దుఆలు చేయండి. మానవ జాతి పట్ల మనకు ఉన్న సానుభూతి మరియు ప్రేమాభిమానాల వలన వారి కోసం దుఆ చేయడం చాలా ముఖ్యం. అల్లాహ్ తాలా మీ దుఆలను ఆలకిస్తాడు. ఒకవేళ మీ నడవడిక మతప్రాధాన్యతకు ప్రతీకగా నిలిచినచో, వారిలోని ప్రత్యేక సుగుణాలను వారు మీలో గమనించినచో వారు తప్పకుండా మీపై ఆకర్శితులవుతారు. ఇలా మీ వ్యక్తిగత నడవడిక, వ్యక్తిత్వం రెండు కూడ ఇస్లాం యొక్క ప్రచారాన్ని విస్తరించడానికి దోహదపడుతాయి. అంతేగాకా ప్రజలను అల్లాహ్ వైపు ఆహ్వానించుటలో ప్రాథమిక బాధ్యతను నెరవేరుస్తాయి. అందుకే ముందుగా మీరు దుఆలు చేయండి. రెండవ విషయం ఏమిటనగా మీలో మరియు ఇతరులలో ఒక ప్రత్యేక వ్యత్యాసం కనిపించవలెను.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz